జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
మంగళవారం - 14 - జనవరి - 2025

## నెహ్రూ యాదృచ్ఛికంగా ప్రధాని అయ్యారు..

ఢిల్లీ: జవహర్‌లాల్ నెహ్రూ యాదృచ్ఛికంగా దేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రి అయ్యారని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ పదవికి సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అర్హులని ఆయన అన్నారు. హర్యానాలోని రోహ్‌తక్‌లో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని గౌరవించడంలో బీజేపీ పాత్ర అనే అంశంపై మాట్లాడుతూ ఖట్టర్ ఈ వ్యాఖ్యలు చేశారు. "రాజ్యాంగం మన పవిత్ర గ్రంథం. దీనిని రూపొందించడంలో డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషిని ఎల్లకాలం మనం గుర్తుపెట్టుకోవాలి. అంబేద్కర్ కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయన చనిపోతే అంత్యక్రియలకు ఢిల్లీలో కనీసం చోటు కూడా ఇవ్వలేదు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మునుపెన్నడూ లేని రీతిలో అంబేద్కర్‌ను గౌరవిస్తోంది. అంబేద్కర్ పేరుతో ఐదు పవిత్ర స్థలాలను ఏర్పాటు చేసింది" అని పేర్కొన్నారు. కాగా, మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ స్మారక నిర్మాణానికి మోదీ ప్రభుత్వం ఢిల్లీలో స్థలం కేటాయించిన నేపథ్యంలో ఖట్టర్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, మనోహర్‌లాల్ ఖట్టర్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, హర్యానా మాజీ సీఎం భూపిందర్ హుడా కౌంటర్ ఇచ్చారు. యాదృచ్ఛికంగా ముఖ్యమంత్రి అయిన వ్యక్తి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం సబబు కాదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## వాటి ఆధారంగా రైతు భరోసా ఇస్తాం

**హైదరాబాద్, :** రైతు భరోసాపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా రైతు భరోసా ఇస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు రూ.2,000 కోట్లు, రైతు భరోసాకు రూ.19 వేల కోట్ల చొప్పున ఖర్చు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. ఈ పథకాల అమలులో ఎవరికీ సందేహాలు అవసరం లేదన్నారు. లబ్ధిదారుల ఎంపిక, అమలుకు విధివిధానాలు లోతుగా చర్చించాకే కేబినెట్ ప్రకటన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ యోగ్యత కలిగిన భూములన్నింటికి ఎకరాకు రూ.12 వేలు చెల్లిస్తామన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా వ్యవసాయ శాఖ రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు తీసుకున్న కుటుంబం కనీసం 20 రోజులు పని చేసి ఉండి, సెంటు భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందుతుందన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు కూడా పూర్తిగా అర్హులనే ఎంపిక చేస్తామన్నారు. గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను అధికారులు వెల్లడించాలన్నారు. గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక, ఖరారు జరుగుతుందన్నారు. గ్రామ సభల్లోని అర్హులైన వారికి పథకాల అనుమతి పత్రాలు అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేస్తారన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం సంక్షేమ పథకాలు అమలవుతున్నాయా? లేదా? అనేది ఇందిరమ్మ కమిటీలు పర్యవేక్షిస్తాయని వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలు కీలకమన్నారు.

## కేసీఆర్ సంక్రాంతి సందేశం..
## ప్రజలకు శుభాకాంక్షలు.. ప్రభుత్వానికి హితవు

**హైదరాబాద్, :** తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు, వ్యవసాయానికి సంక్రాంతి ప్రత్యేకమైన పండుగ అని చెప్పారు. రైతన్నల జీవితాల్లో వెలుగులు కొనసాగేలా చూడాలంటూ పకృతి మాతను ప్రార్థించారు. వ్యవసాయానికి, రైతన్న సంక్షేమానికి పెద్ద పీట వేసిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదేనని, దేశంలో మరే ప్రభుత్వమూ రైతుల సంక్షేమం కోసం తమలాగా పాటుపడలేదని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యవసాయానికి పండుగ శోభ సంతరించుకుందన్నారు. తమ పాలనలో రాజకీయాలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం దాదాపు నాలుగున్నర లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. నూతన రాష్ట్రంలో వ్యవసాయం పండుగ కావాలని, పాడి పంటలతో రైతు కుటుంబాలు సంతోషంగా గడపాలని బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన రాష్ట్రంలో వ్యవసాయం పండుగ కావాలని, పాడి పంటలతో రైతు కుటుంబాలు సంతోషంగా గడపాలని బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడిందని చెప్పారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండగలా చేసి చూపించామని కేసీఆర్ పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని, వాటిని కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. రైతు పండుగ సంక్రాంతి వేడుకలకు వన్నె చేకూర్చేలా నడుచుకోవాలని చెప్పారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి, రైతు సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కార్యాచరణ వేగంగా సత్ఫలితాలను ఇచ్చిందని కేసీఆర్ చెప్పారు. రైతుల సంక్షేమం కోసం నాడు 24 గంటల ఉచిత విద్యుత్, పంట పొలాలకు నీరందించేందుకు చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణం, కాల్వల ద్వారా సాగు నీరు అందించడం, పెట్టుబడి కోసం రైతు బంధు, రైతన్నల కుటుంబాలను ఆదుకోవడానికి రైతు బీమా తదితర సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేశామని వివరించారు. ఈ పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగంలో ముందంజలో నిలిపామని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఇటు దేశానికి, అటు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కులవృత్తులను ప్రోత్సహించామని, సబ్బండ కులాలకు ఆర్థిక సహకారం అందించి వారి జీవితాల్లో శోభ నింపామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు.

## ఎన్నికల్లో డమ్మీ హామీలిచ్చినట్టు..
## ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా..

సంగారెడ్డి : కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.ఎన్నికల్లోడమ్మీ హామీలిచ్చినట్టు. ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా. అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినమీడియాసమావేశంలో హరీశ్‌రావు ప్రసంగించారు. భోగభాగ్యాలను అందించేభోగి పండుగ, కొత్తకాంతులను తెచ్చే సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి భోగభాగ్యాలను అందించేభోగి పండుగ, కొత్తకాంతులను తెచ్చే సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్.. రైతులను కుడి ఎడమలుగా దగా చేస్తోంది. అడుగడుగునా మోసం చేస్తోంది. రైతుల విషయంలో కాంగ్రెస్ పార్టీ మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు గడపదాటడం లేదు అని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. రైతు రుణమాఫీ గురించి పాలమూరు జిల్లాలో రెండు నెలల కిందట సీఎం రేవంత్ రెడ్డి రూ. 2 వేల 750 కోట్ల రుణమాఫీ విడుదల చేసినట్టు చెక్ ఇచ్చారు. ఇవాళ్టికి కూడా సంగారెడ్డికి డబ్బులు రాలేదు. ఇంతకుముందే మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లా రైతులతో మాట్లాడాను. ఎక్కడ కూడా ఒక్క రూపాయి డబ్బు పడలేదని రైతులు చెప్పారు. సీఎం ఇచ్చిన చెక్‌కు విలువ లేదా..? అసలు ఏమన్న గౌరవం ఉందా ఈ ప్రభుత్వానికి. నవంబర్ 30న చెక్ ఇచ్చారు.ఈ రోజుకు రైతుల అకౌంట్లలో డబ్బులు పడలేదు. నువ్వు ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా..? ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు..? నీవు ఇచ్చిన చెక్ ఎందుకు పాసైతలేదు. దీనిమీద స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అధికారులు తప్పు చేస్తే చర్య తీసుకోండి. చెక్ బౌన్స్ అయిందా..? లేదా చెక్ దారి తప్పిపోయిందా..? ఎందుకు రైతుల అకౌంట్లలో డబ్బులు పడటం లేదు. అందరికీ రుణమాఫీ అని కొంతమందికే పరిమితం చేశారు. రూ. 2 లక్షల కంటే ఎక్కవ ఉన్న వారు అప్పులు తెచ్చి కడితే కూడా ఇప్పటికీ రుణమాఫీ కాలేదు. బోనస్ బోగస్‌గా మారింది. కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తానని దగా చేశారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రైతు భరోసా రూ. 15 వేలు అని చెప్పి రూ. 12 వేలు ఇస్తూ దగా చేశారు. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని చెప్పకనే చెబుతున్నారు. ఎన్నికలప్పుడు అరచేతిలో వైకుంఠం చూపి.. ఎన్నికలయ్యాక మొండి చేయి చూపిస్తున్నారు. సంక్రాంతి పండుగకు ఊరేళ్తే రైతులతో మాట్లాడి.. కాంగ్రెస్ సర్కార్ మోసాలను చెప్పండి. రుణమాఫీ బాధలు, బోనస్ మాటలు, పంటల బీమా గురించి మాట్లాడండి. కేసీఆర్ పాలనలో రైతులను కాపాడుకున్నారు.. రేవంత్ 13 నెలలో ఎలా మోసం చేశారో చెప్పండి రైతులకు. వాస్తవాలు ప్రజలకు తెలియాలి. రైతులను రేవంత్ రెడ్డి మోసం చేసిన తీరుపై చర్చ పెట్టండి. అయితే ఎగవేతలు.. లేదంటే కోతలు.. ఈ విధంగా రైతులకు తీవ్ర అన్యాయం చేశారు. రైతుల కష్టాలు తెలుసుకుని వారికి భరోసా ఇవ్వండి.. కాంగ్రెస్ మీద పోరాటానికి సన్నద్ధం కావాలి. ప్రభుత్వం మెడలు వంచి ఈ పథకాలను అమలు చేసేలా పోరాటం చేయాలని హరీశ్‌రావు పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు.

## సొంతూరులో అభివృద్ధి పనులకు
## శ్రీకారం చుట్టిన చంద్రబాబు



మొదటి పేజి తరువాయి

మహిళా సంఘాలకు చౌకగా, నాణ్యమైన నిత్యావసరాల చేరవేతకు ఈజీ మార్ట్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈజీ మార్ట్ ద్వారా ఆన్ లైన్ లో బుక్ చేసుకున్న మహిళా సంఘాలకు నిత్యావసరాలు డోర్ డెలివరీ చేస్తారు. పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నారావారిపల్లెలో మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేశారు. అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లల ఐక్యూ పెరుగుదలకు కేర్ అండ్ గ్రో సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. తొలుత నారావారిపల్లె పరిధిలోని 8 అంగన్ వాడీ కేంద్రాల్లో ఐక్యూ పెరుగుదల విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని కూడా చంద్రబాబు ప్రారంభించారు. ఇక, రూ.2 కోట్లతో రంగంపేటలో రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. రూ.1 కోటితో రంగంపేట జడ్పీ హైస్కూల్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. తన పర్యటన సందర్భంగా చంద్రబాబు పలువురి నుంచి వినతులు కూడా స్వీకరించారు.

## ఆ ఉద్యోగులకు సంక్రాంతి సెలవు పొడిగించిన ఏపీ ప్రభుత్వం

**అమరావతి,:** ప్రభుత్వరంగ బ్యాంకులకు సంక్రాంతి సెలవుల విషయంలో ఏపీ సర్కార్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకు ఉద్యోగులకు మరో రోజు సెలవు పొడిగించింది. ఈ మేరకు సోమవారం నాడు ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 2025 ప్రభుత్వ సెలవుల్లో ఏపీ ప్రభుత్వరంగ బ్యాంకులకు జనవరి 14న మాత్రమే సంక్రాంతి సెలవుగా ప్రకటించారు. కనుమ రోజు (బుధవారం) బ్యాంకులు యథావిధిగా పనిచేయాలి. దీంతో ఏపీ సర్కార్‌ను యునైటెడ్ ఫోరం ఫర్ బ్యాంక్ యూనియన్స్, ఏపీ స్టేట్ యూనియన్ ఎల్లుండి కనుమ నాడు కూడా సెలవు ప్రకటించాలని విన్నవించాయి. యూనియన్ల అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన ఏపీ ప్రభుత్వం... బ్యాంకులకు అదనంగా మరో రోజు కూడా సెలవును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో గతేడాది డిసెంబర్ 6న జారీ చేసిన జీవో నెం.2116ను సవరించి, ఈరోజు కొత్తగా జీవో నెం.73ను ప్రభుత్వం విడుదల చేసింది.

# కాగ్ రిపోర్టు మంట... ఆప్ సర్కార్‌పై హైకోర్టు సీరియస్

మొదటి పేజి తరువాయి




మద్యం కుంభకోణంపై ఇప్పటికే కాగ్ నివేదికను స్పీకర్‌కు పంపించి ఉంటే సభలో చర్చను ప్రారంభించి ఉండాలి అని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో, ఈ విషయంపై సోమవారం మధ్యాహ్నం 2:30 గంటలకు పూర్తి విచారణ జరుపనుంది. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేళ ఆప్ సర్కార్‌కు కాగ్ నివేదిక దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. ఢిల్లీ మద్యం విధానంలో ఆప్ అవకతవకలపై చర్చను కాగ్ తెరపైకి తీసుకువచ్చింది. ఢిల్లీ మద్యం విధానం లోపభూయిష్టంగా ఉందని, పాలసీ అమలులో పారదర్శకత లేదని కాగ్ తన నివేదికలో పేర్కొంది. ఈ విధానం కారణంగా రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని వెల్లడించింది. ఇదే సమయంలో ఢిల్లీ ప్రభుత్వ మద్యం విధానం కారణంగా రాష్ట్ర ఖజానాకు 2026 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని కాగ్ అంచనా వేసింది. అయితే, కాగ్ నివేదిక అధికారికంగా ఇంకా బయటకు రాకపోయినప్పటికీ, ఆ నివేదికలోని కొన్ని అంశాలు మీడియాలో ప్రముఖంగా వచ్చాయి. ఈ నేపథ్యంలో కాగ్ నివేదికను బహిర్గతం చేయాలని హైకోర్టు ఇప్పటికే ఆప్ సర్కార్‌ను ఆదేశించింది. కానీ, హైకోర్టు ఆదేశాలను ఆప్ సర్కార్ బేఖాతరు చేసింది. ఇప్పటికీ కాగ్ నివేదికను బయటకు ఇవ్వలేదు. దీంతో, కోర్టు ఆగ్రహం వ్య??క్తం చేసింది. ఇదిలా ఉండగా.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాగ్ నివేదిక లీక్ కావడంతో అధికార ఆప్ పార్టీ తీవ్ర నష్టం వాటిల్లే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులకు చెబుతున్నారు.

కాగ్ నివేదికలో ఏముంది?

లీక్ అయిన కాగ్ నివేదిక ప్రకారం.. 2021 నవంబర్‌లో అమల్లోకి తెచ్చిన పాలసీని తొలుత కేబినెట్ నుంచి గానీ, ఆ తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్ నుంచిగానీ అనుమతి తీసుకోలేదు. మద్యం విక్రయం లైసెన్సులు పొందిన లిక్కర్ సంస్థల ఆర్థిక స్థితిగతులు, గత చరిత్ర, పూర్వాపరాలను ప్రభుత్వం పట్టించుకోలేదు. నష్టాల్లో ఉన్న సంస్థలకూ లైసెన్సులు మంజూరుచేశారు. కొన్నింటికి లైసెన్సులను ఉద్దేశపూర్వకంగా పునరుద్ధరించారు. కీలక నిబంధనలను మార్చే సందర్భాల్లో ఢిల్లీ శాసనసభలో ప్రవేశపెట్టాలి. కానీ అలాంటిదేమీ జరగలేదు. కొందరు రిటైలర్లు ఆ విధానం ముగియకముందే తమ లైసెన్సులను ప్రభుత్వానికి సమర్పించి వెనుతిరిగారు. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వం మళ్లీ టెండర్లు పిలవకపోవడంతో ప్రభుత్వం రూ. 890 కోట్ల ఆదా యం నష్టపోయింది. జోనల్ లైసెన్సుల్లో మినహాయింపులు ఇవ్వడంతో మరో రూ.941 కోట్ల ఆదాయం తగ్గిపోయింది. కోవిడ్‌ను సాకుగా చూపి కొందరికి లైసెన్స్ ఫీజులను మాఫీచేయడంతో మరో రూ.144 కోట్ల ఆదాయం కోల్పోయింది. కోవిడ్ వంటి అనూహ్య పరిస్థితులు తలెత్తితే ఆ నష్టాలను వ్యాపారులే భరించాలన్న నిబంధన ఉన్నప్పటికీ ప్రభుత్వం దానిని పట్టించుకోలేదు. నష్టాలను చవిచూసేందుకే మొగ్గుచూపింది అని ఉండటం గమనార్హం.

# మోదీ జీ.. వారిని ఎప్పుడు ఓబీసీల్లో చేరుస్తారో చెప్పండి



న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అటు ఆప్ ప్రభుత్వం, ఇటు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీజేపీలు ఎక్కడా కూడా తగ్గడం లేదు. కౌంటర్‌కు రీ కౌంటర్ అన్నట్లు వారి ప్రచారం సాగుతోంది. రోజూ ఏదో కొత్త అంశంపై వీరి ప్రచారం జోరు సాగుతోంది. అయితే దీనిలో భాగంగా ప్రధాని మోదీకి లేఖాస్త్రం సంధించారు ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్(%ూతీజఱఅఎ ఖవయతీఱఙఱశ్రీ%). ఇందులో ఢిల్లీలోని జాట్ కమ్యూనిటీని కేంద్రం ఎప్పుడుఓబీసీ జాబితాలో చేరుస్తారో చెప్పాలంటూ ప్రశ్నించారు కేజ్రీవాల్, ఈ మేరకు ఒక సుదీర్ఘమైన లేఖను ప్రధాని మోదీకి రాసినట్లు కేజ్రీవాల్ తెలిపారు. కేజ్రీవాల్ 'జాట్స్ కమ్యూనిటీని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ ఓబీసీ జాబితాలో చేర్చాం. కానీ కేంద్ర ప్రభుత్వం జాబితాలో వారిని ఇంకా ఓబీసీ జాబితాలో చేర్చలేదు. ఒకవేళ ఇలా చేస్తే రాజస్తాన్ నుంచే వచ్చే జాట్స్ ఢిల్లీ యూనివర్శిటీల్లో అడ్మిషన్లు పొందడంతో పాటు, ఎయిమ్స్‌లో జాబ్స్‌కూ పొందవచ్చు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని అన్ని సంస్థల్లో ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉంటుంది. కేవలం ఇది ఢిల్లీలోని జాట్స్‌కు మాత్రమే ఇలా ఉండకూడదు కదా? అని డిమాండ్ చేశారు

మీరు ప్రామిస్ చేశారు.. మరిచిపోయారా?

దేశంలోని జాట్స్ కమ్యూనిటీని ఓబీసీల్లో చేర్చుతామని మీరే ప్రామిస్ చేశారు. బీజేపీలో ఇద్దరు అగ్రనేతలు హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాట్స్‌కు ప్రామిస్ చేశారు. వారిని కేంద్ర స్థాయిలో ఓబీసీల్లో చేర్చుతామని హామీలు అయితే ఇచ్చారు కానీ దాన్ని ఇంకా అమలు చేయలేదు. ఆ హామీ ఇంకా అసంపూర్ణంగానే ఉండిపోయింది' అని ఆరోపించారు కేజ్రీవాల్

మోదీ జీ, అమిత్ షాలను అడుగుతున్నా..

ఈ హామీ ఇచ్చిన ప్రధాని మోదీని, అమిత్ షాలను అడుగుతున్నాను. జాట్స్ కమ్యూనిటీని ఎప్పుడు కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చుతారో చెప్పండి. ఈ విషయంలో జాట్ నాయకులు నన్ను కలిశారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దీనిపై ఇప్పటివరకూ నోరు మెదపకపోవడం వారు ఆగ్రహంతో ఉన్నారు. గత పదేళ్ల నుంచి తమకు అన్యాయం జరుగుతూనే ఉందని వారు ఆరోపిస్తున్నారు' అని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

మీరు మురికివాడలను బాగు చేయండి..

ఢిల్లీలో అన్ని మురికివాడల కంటే.. కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో నివసించిన శీష్ మహల్ టాయిలెట్ల ఖరీదే ఎక్కువంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కేజ్రీవాల్ తిప్పికొట్టారు. మీరు మురికివాడ లను బాగు చేస్తే, తాను ఎన్నికల్లో పోటీచేయనంటూ సవాల్ విసిరారు. ఢిల్లీలోని మురికివాడల కూల్చివేతలపై కేసులను ఉపసంహరించుకోవడంతో పాటు వారికి పునరావాసం కల్పిస్తే తాను ఎన్నికల్లో పోటీ చేయడాన్ని విరమించుకుంటానన్నారు. 'మీరు మురికివాడల ప్రజలపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోండి. దీనిపై కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయండి. ఇళ్లు కోల్పోయిన మురికివాడ ప్రజలందరికీ అదే స్థలంలో ఇళ్లు నిర్మించండి. అప్పుడు నేను ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అవసరమే ఉండదు. ఈ నా చాలెంజ్ మీరు స్వీకరిస్తారా? అని ధ్వజమెత్తారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5 వ తేదీన జరుగనున్న సంగతి తెలిసిందే.

# తిరుమల తొక్కిసలాట ఘటనపై సారీ చెబితే సరిపోతుందా..

మొదటి పేజి తరువాయి



చంద్రబాబు నిర్లక్ష్య వైఖరి, తన చుట్టూ 6వ తారీఖు నుంచి 8వ తేదీ మధ్యాహ్నం వరకూ పోలీసులను, అందరినీ తన కుప్పం కార్యక్రమంలో పెట్టుకోవడం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం మొదలు, టీటీడీ కార్యకలాపాలు, వ్యవహారాల మీద పూర్తి నియంత్రణ ఉన్న టీటీడీ బోర్డు ఛైర్మన్, ఈవో, అడిషనల్ ఈవో సహా, స్థానిక కలెక్టర్, ఎస్పీల నిర్లక్ష్యమే తొక్కిసలాటకు కారణంగా తేలిందని అన్నారు. అయినప్పటికీ విచారణ చేసి, జైల్లో పెట్టాల్సిన వీరిని చంద్రబాబు కూటమి ప్రభుత్వం విడిచిపెట్టిందంటే దాని అర్థం ఏంటని ప్రశ్నించారు. జరిగిన ఘోరమైన ఘటనను సీరియస్‌గా తీసుకోలేదనేకదా అర్థం అని నిలదీశారు. తూతూమంత్రంగా తీసుకున్న చర్యలు వీరిని కాపాడ్డానికే కదా? శ్రీవారి భక్తుల మరణాలకు అసలు కారకులను రక్షించే ప్రయత్నం ఎందుకు చేస్తున్నట్టు? తూతూమంత్రంగా తీసుకున్న ఆ కొద్దిపాటి చర్యల్లోనూ వివక్ష చూపలేదంటారా? సంబంధంలేని వారిపై సస్పెన్షన్ వేటు వేయడం, అరెస్టుచేసి జైల్లో పెట్టాల్సిన అధికారిని కేవలం బదిలీతో సరిపెట్టడం, మరికొందరిపై అసలు చర్యలే లేకపోవడం, ప్రభావంలేని సెక్షన్లతో కేసులు పెట్టడం, వెంటనే టీటీడీ ఛైర్మన్‌ను, ఈవోను, ఏఈఓను, ఎస్పీను, కలెక్టర్‌ను డిస్మిస్ చేయకపోవడం, ఇవన్నీ దోషులను కాపాడ్డానికే కదా? అని వైఎస్ జగన్ నిలదీశారు. ప్రభుత్వం ఇంత అలసత్వం చూపినా చంద్రబాబు దాన్నికూడా గొప్పగా చెప్పుకుంటున్నారంటే చాలా ఆశ్చర్యం కలుగుతోందని వైఎస్ జగన్ విమర్శించారు. మరోవైపు డిప్యూటీ సీఎం క్షమాపణ చెబితే అదే చాలు అన్నట్టుగా చేస్తున్న డిమాండ్లు హాస్యాస్పదంగా ఉన్నాయని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఏమో తొక్కిసలాట ఘటనపై తూతూ మంత్రంగా చర్యలు తీసుకుని, దాన్నే పెద్ద దండనగా చిత్రీకరిస్తుంటే, మరోవైపు డిప్యూటీ సీఎం ఏమో, లేదు.. క్షమాపణ చెప్పాలంటూ మరో రాజకీయ డ్రామాకు తెరలేపారని అన్నారు. ఇంతకన్నా దిగజారుడు తనం ఏమైనా ఉంటుందా? అని ప్రశ్నించారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన టీటీడీలో, చరిత్రలో ఎప్పుడూలేని విధంగా తొక్కిసలాట జరిగి, ఆరుగురు ప్రాణాలు కోల్పోతే ఆ ఘటనకు ప్రాయశ్చిత్తంగా క్షమాపణ చెబితే సరిపోతుందంటారా అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఏమిటీ దారుణం? శ్రీవారి భక్తుల ప్రాణాలకు విలువ ఇదేనా? చట్టం, న్యాయం ఏమీ లేవా? భక్తుల మరణానికి కారకులైన వారికి ఇవేమీ వర్తించవా? అని మండిపడ్డారు. సీఎం, డిప్యూటీ సీఎంలు ఇద్దరూ కూడా రాజకీయ ఎత్తుగడలు ఆపేయాలని హితవుపలికారు. టీటీడీలో తొక్కిసలాట జరిగి, భక్తులు ప్రాణాలు కోల్పోవడం అన్నది సాధారణ విషయం కాదని స్పష్టం చేశారు. చిత్తశుద్ధితో వ్యవహరించి ఈ ఘటనకు ప్రత్యక్షంగా బాధ్యులైన టీటీడీ ఛైర్మన్, ఈవో, అడిషనల్ ఈవో సహా స్థానిక కలెక్టర్, ఎస్పీలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీళ్లందరినీ వెంటనే డిస్మిస్ చేసి, వీరిపై కేసులు పెట్టి మీ చిత్తశుద్ధిని, దేవుని పట్ల మీ భక్తిని చాటుకోవాలన్నారు. లేకుంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న వేంకటేశ్వరస్వామి భక్తుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## బాప్‌రే బాప్.. మహా కుంభమేళా ద్వారా
## ఉత్తరప్రదేశ్ కి ఇంత భారీ ఆదాయమా...!



మొదటి పేజి తరువాయి

ప్రపంచంలోనే అతిపెద్ద మానవాళి సభగా పేర్కొనబడిన ఈ సహస్రాబ్దాల నాటి కుంభమేళా ఈసారి ప్రయాగ్‌రాజ్‌కు 40 కోట్ల మందికి పైగా భక్తులను తీసుకువస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమం కోసం యూపీలోని యోగి ఆదిత్యనాథ్ సర్కార్ సుమారు 4,000 హెక్టార్లలో ఏర్పాట్లు చేసింది. ఇవాళ్టి నుంచి ఫిబ్రవరి 26 వరకు ఈ మహా కుంభమేళా కొనసాగనుంది. 45 రోజుల పాటు జరిగే ఈ మెగా ఈవెంట్ కోసం యూపీ ప్రభుత్వం ఏకంగా రూ.7,000 కోట్ల బడ్జెట్ కేటాయించింది. ఇక ఈ భారీ ఈవెంట్ ద్వారా ఉత్తరప్రదేశ్ ఖజానాకు అంతే భారీగా ఆదాయాన్ని తెచ్చిపెడుతోందని అంచనా. మహా కుంభమేళా ద్వారా యూపీ ప్రభుత్వానికి రూ. 2 లక్షల కోట్ల వరకు ఆదాయం మహా కుంభమేళా 2025 ఉత్తరప్రదేశ్ కి రూ. 2 లక్షల కోట్ల వరకు ఆదాయాన్ని తెచ్చిపెట్టే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 40 కోట్ల మంది సందర్శకులు ఒక్కొక్కరు సగటున రూ. 5,000 ఖర్చు చేస్తే ఈ మెగా ఈవెంట్ ద్వారా రూ. 2 లక్షల కోట్ల వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆర్జించవచ్చని చెబుతున్నాయి. న్యూస్ ఏజెన్సీ ఐఏఎన్ఎస్ ట్రేడ్ వర్గాల అంచనాలను ఉటంకిస్తూ, ఒక వ్యక్తి సగటు వ్యయం రూ. 10,000 వరకు పెరగవచ్చని తెలిపింది. తద్వారా మొత్తం ఆదాయం రూ. 4 లక్షల కోట్లకు చేరుకోవచ్చని పేర్కొంది. ఇది ఆ రాష్ట్ర నామమాత్ర, వాస్తవ జీడీపీ రెండింటినీ 1 శాతానికి పైగా పెంచుతుందని అంచనా వేసింది. ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ... 2019లో జరిగిన ప్రయాగ్‌రాజ్ అర్ధ కుంభమేళా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు 1.2 లక్షల కోట్ల రూపాయల ఆదాయాన్ని అందించిందని అన్నారు. ఆ ఈవెంట్‌ను దాదాపు 24 కోట్ల మంది భక్తులు సందర్శించినట్లు తెలిపారు. ఇక ఈ ఏడాది మహా కుంభమేళాకు 40 కోట్ల మంది భక్తులు వస్తారని, రూ. 2 లక్షల కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్లు ఆయన ఇటీవల ఒక న్యూస్ ఛానెల్‌తో అన్నారు.

## అమెరికా చరిత్రలోనే అత్యంత వినాశకరమైన ప్రకృతి వైపరీత్యం..
## 24కు పెరిగిన కార్చిచ్చు మృతులు



మొదటి పేజి తరువాయి

ఇక ఈ అగ్ని ప్రమాదాల్లో సుమారుగా 16 మంది తప్పిపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. మంటల ధాటికి ఇప్పటి వరకూ 12,000 నిర్మాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అంతేకాదు, పాలిసేడ్స్‌లో 23,707, ఏటోన్‌లో 14,117ఎకరాలు, కెన్నెత్‌లో 1,052, ముర్రెట్‌లో 779 ఎకరాలు దగ్ధమైనట్లు పేర్కొంది. మంటలను ఆర్పేందుకు కాలిఫోర్నియాతో పాటు అమెరికాలోని తొమ్మిది నగరాలు, మెక్సికోకు చెందిన అగ్నిమాపక బృందాలు పని చేస్తున్నాయి. కాగా, లాస్ ఏంజెల్స్‌లో నివసించే హాలీవుడ్ నటులు వారికి కేటాయించిన నీటి కంటే ఎక్కువ వినియోగించుకున్నారని, దీంతో ఇప్పుడు మంటలు ఆర్పేందుకు నీటి కొరత ఏర్పడిందని మర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా చరిత్రలోనే ఇది అత్యంత వినాశకరమైన ప్రకృతి వైపరీత్యమని కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసోమ్ అన్నారు.

కమలా హారిస్ ఇంటికీ ముప్పు

కార్చిచ్చు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుతం పాలిసేడ్స్ అగ్ని బ్రెంట్‌వుడ్ వైపు మళ్లింది. ఈ ప్రాంతంలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో పాటు పలువురు క్రీడాకారులు, నటీనటుల ఇండ్లు ఉన్నాయి. దీంతో ఉపాధ్యక్షురాలి హోదాలో చేయాల్సిన తన చివరి విదేశీ పర్యటనను కమలా హారిస్ రద్దు చేసుకున్నారు. మరోవైపు అమెరికాలోని టెక్సాస్, ఓక్లహోమా, మరికొన్ని రాష్ట్రాలను మంచు తుఫాను అతలాకుతలం చేస్తున్నది.

## రాజశేఖరరెడ్డి బతికున్నా కూడా...

అమరావతి,: దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి బతికుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగుండేది కాదని... రాష్ట్ర విభజనను ఆయన అడ్డుకుని ఉండేవారని చాలా మంది భావిస్తుంటారు. అయితే, ఈ విషయంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజశేఖరరెడ్డి ఉంటే రాష్ట్ర విభజన జరిగి ఉండేది కాదని చాలా మంది అనుకుంటూ ఉంటారని... కానీ, రాష్ట్ర విభజనకు వ్యతిరేకం కాదు అనే తీర్మానాన్ని రాజశేఖరరెడ్డి హయాంలోనే కాంగ్రెస్ అధిష్ఠానం పెట్టించాలని చూసిందని కిరణ్ కుమార్ రెడ్డి సంచలన విషయాన్ని వెల్లడించారు. 2014లో జరిగిన రాష్ట్ర విభజన 2009లోనే జరగాల్సిందని చెప్పారు. తాను చీఫ్ విప్ గా ఉన్నప్పుడు రాజశేఖరరెడ్డి పిలిచి... 'మనం తెలంగాణ రాష్ట్రానికి అనుకూలం' అనే తీర్మానాన్ని అసెంబ్లీలో పెట్టాలని చెప్పారని తెలిపారు. ఎన్నికల ముందు మనం ఈ తీర్మానాన్ని పెడితే మనం ఓడిపోతామని ఆయనతో తాను చెప్పానని... 'నా చేతుల్లో ఏమీ లేదు. రాష్ట్ర విభజన చేయాలని ప్రణబ్ ముఖర్జీ చెప్పారు' అని ఆయన తనతో అన్నారని చెప్పారు. దీంతో తాము ప్రణబ్ ముఖర్జీతో మాట్లాడామని... 'మేము తెలంగాణకు అనుకూలం' అనే తీర్మానాన్ని 'మేము తెలంగాణకు వ్యతిరేకం కాదు' అని మార్చి పెట్టామని వెల్లడించారు. రాష్ట్ర విభజన జరగదనే తాము అనుకున్నామని... దురదృష్టవశాత్తు రాష్ట్రం విడిపోయిందని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. వైఎస్ ఉన్నా విభజన ఆగేది కాదని చెప్పారు.

## జమిలి వస్తే ప్రాంతీయ పార్టీలు బంద్

మొదటి పేజి తరువాయి




తమిళనాడులో డీఎంకే చరిత్ర ఎంభై ఏళ్ళు ఉంటే అన్నా డీఎంకే చరిత్ర అర్ధ శతాబ్దం ఉంది. ఏపీలో టీడీపీ హిస్టరీ ఫార్టీ ఇయర్స్ దాటేసింది. తెలంగాణాలో గులాబీ పార్టీ పాతికేళ్ల ప్రస్తానానికి చేరువ అవుతోంది. ఏపీలో మరో పార్టీ వైసీపీ పుట్టి దశాబ్దన్నర అవుతోంది. జనసేన పదేళ్ళు పై దాటేసింది. ఇక శివసేనవంటి పార్టీలు చూస్తే షష్టి పూర్తికి దగ్గరలో ఉన్నాయి. కర్ణాటక్లో దేవేగౌడా జేడీఎస్ వంటి వాటికి దశాబ్దాల చరిత్ర ఉంది. ఎంఐఎం లాంటి పార్టీలు తీసుకున్నా ఘనమైనవే. మాయావతి మమతా బెనర్జీ పార్టీలు కానీ ఆప్ కానీ శరద్ పవార్ పార్టీ కానీ ఇవన్నీ దేశ రాజకీయాల్లో కీలకంగా ఉంటున్నాయి. ఇక బీహార్ లో నితీష్ కుమార్ జేడీయూ అయితే దశాబ్దాల హిస్టరీ తనదే అంటోంది.ఆర్జేడీ ది మూడున్నర దశాబ్దాల పై మాట. యూపీలో ఎస్పీకి అంతే హిస్టరీ ఉన్నది. అయితే బీజేపీ జమిలి ఎన్నికలు పెదితే ఈ హిస్టరీ కలిగిన ప్రాంతీయ పార్టీలు అన్నీ కూడా దుకాణాలు బంద్ చేసుకోవాల్సిందే అని అంటున్నారు. సీపీఎం పొలిట్ బ్యూరో మెంబర్ అయిన బీవీ రాఘవులు అయితే ప్రాంతీయ పార్టీలు ఇప్పటికైనా ఆలోచించి జమిలి బిల్లుకు మద్దతు ఇవ్వకూడదని అంటున్నారు. బీజేపీ ఏదో విధంగా చిన్నా చితకా పార్టీలను మచ్చిక చేసుకుని జమిలి బిల్లుని పార్లమెంట్ లో నెగ్గించుకునే ప్రయత్నంలో ఉందని ఆయన ఆరోపిస్తున్నారు. దాని కోసం 189వ రాజ్యాంగ సవరణ చేయాలని ఆయన అన్నారు. ఆ దిశగా బీజేపీ ప్రయత్నాలు అయితే గట్టిగా సాగుతున్నాయని అన్నారు. ఒక్కసారి కనుక జమిలి బిల్లుకు ఆమోదముద్ర పడితే కనుక ప్రాంతీయ పార్టీలకు చెల్లు అని ఆయన హెచ్చరిస్తున్నారు. అందుకే అన్ని పార్టీలు ఒకే త్రాటి మీదకు వచ్చి జమిలి బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అయితే ఏపీలో టీడీపీ వైసీపీ జనసేన జమిలికి జై కొడుతున్నాయని అంటున్నారు. బీఆర్ఎస్ కూడా జమిలి ఎన్నికల విషయంలో బయటకు ఏమీ మాట్లాడడం లేదు, ఆ మౌనం వెనక వ్యూహం ఏమిటో తెలియదు. బీజేపీ అయితే సెలెక్ట్ కమిటీకి బిల్లుని పంపించినా సరైన టైం చూసుకుని బిల్లుని పార్లమెంట్ ముందుకు తెస్తుందని అంటున్నారు. బహుశా అది బడ్జెట్ సెషన్ లో కావచ్చు అని అంటున్నారు. అదే జరిగితే మాత్రం బీజేపీ జమిలి ఆమోదం పొందడం ఖాయం. అపుడు ప్రాంతీయ పార్టీలకు ఉనికి దెబ్బ తింటుందా ఏమో. ఇప్పటి నుంచే ఆలోచించుకోవాలేమో.

# సంక్రాంతి పండగ కోసం పట్నం నుండి ఇంటికి తిరిగి వస్తుండగా, కారు ప్రమాదంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం...

## ఖని లో అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం, ప్రమాదంలో ఇద్దరుమృతి ముగ్గరికి తీవ్ర గాయాలు....






రామగుండం:(జనం రిపోర్టర్ ): రామగుండం: పెద్దపల్లి జిల్లా గోదావరిఖని అంబేద్కర్ నగర్ కు చెందిన గిన్నారపు సతీష్ కుటుంబం ,హైదరాబాద్ లో ఓ ఫంక్షన్ కు అటెండ్ అయ్యి తిరిగి వస్తుండగా ఆదివారం అర్ధరాత్రి ఖనిలో ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మరో 10 నిమిషాల్లో ఇంటికి చేరుకోవాల్సి ఉండగా రోడ్డు ప్రమాదం లో సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా, అతని 11 నెలల కొడుకు చికిత్స పొందుతూ మృతి చెందారు. సతీష్ భార్య, చెల్లెలు, బావకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. సంక్రాంతి వేడుకలు జరుపుకునేందుకు ఇంటికి వస్తుండగా ప్రమాదం జరగడంతో, ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సతీష్ సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ 11 ఏ గనిలో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇంటి పెద్ద దిక్కు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆ కుటుంబంలో పండుగ అనేది పగటిపూటగా నిలిచిపోవడం, ఆ కుటుంబంలోని బంధుమిత్రులకు ప్రతి ఒక్కరి హృదయంలో విషాదాన్ని నింపడం జరిగింది.

# ఆయిశెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు -2025.



గుంటూరు(జనం రిపోర్టర్ ): గుంటూరు పట్టణం తూర్పు నియోజకవర్గం నెహ్రు నగర్ 56వ డివిజన్ కార్పొరేటర్ ఆయి శెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) గార్లు ఆయి శెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నెహ్రూ నగర్ ఆరవ లైన్ లో జనవరి ఒకటవ తారీఖు నుండి ఘనంగా నిర్వహించబడుతున్నాయి.శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులతో శ్రీమాన్ వింజమూరి ఆకాష్ శ్రీనివాసచార్యులు వేద పండితులు గారి పర్యవేక్షణలో శ్రీ రంగనాయకి శ్రీ గోదా దేవి సహిత శ్రీ రంగనాథ స్వామి వారి ధనుర్మాస పూజలకు ఈనెల ఒకటవ తారీఖు నుండి 18వ తారీకు వరకు నిత్య కార్యక్రమాలు జరుగును. ప్రజలందరూ ఆయురారోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వార్ల ఆధ్వర్యంలో పూజలు,యాగాలు,హెూమాలు నిర్వహిస్తున్నారు.ఈ రోజు ఈ సంక్రాంతి సంబరాల కార్యక్రమాలలో భాగంగా భోగి పండుగ రోజు ఉదయం పూట గంగిరెద్దు ల వారు వచ్చి విన్యాసాలు చేశారు. తరువాత భోగి మంటలు వేసి ఆ భోగి మంటలు చుట్టూ మహిళలు పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ, ఆనందోత్సాహాలతో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి మహిళలకు కుర్చీ లాటలు నిర్వహించి ఆటలలో పాల్గొన్న వారికి కొన్ని బహుమతులు ఇచ్చినారు. సాయంత్రం సమయంలో పిల్లలకు భోగి పండ్లు పోసినారు. ఈ కార్యక్రమాలను వీక్షించడానికి భారీగా ప్రజలు వచ్చారు.గుంటూరు పట్టణ ప్రజలందరూ ధనుర్మాస పూజలకు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోవలసినదిగా మరియు సంక్రాంతి సంబరాలలో పాల్గొనవలసిందిగా కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) తెలిపియున్నారు.

# ఇంటింటా రంగవల్లులతో ఊరు వాడ సంక్రాంతి సంబురాలు

కరీంనగర్, (జనం రిపోర్టర్ ):

కష్టాను దహించే భోగిమంటలు
భోగాలను అందించే భోగి పళ్ళు
అందమైన రంగ వల్లులతో
వేలాడే తోరణాలతో స్వాగతాలు
సూర్యుడి మకర సంక్రమణం
సంక్రాంతి పండుగ సంబురం
అల్లుళ్ళకి స్వాగతం పలికే
తోరణాలు
ధాన్యపు రాసులతో నిండిన గదులు
హరి దాసుల మధుర సంగీతం
బసవన్నల సుందర నాట్యం
నోరూరుంచే పిండివంటల
గుమగుమలు
రంగు రంగుల గాలిపటాల
సోయగాలు
పాలనాడులో కోళ్ల పందాలు
పల్లె సీమల పైరుల అందం
కొత్త అల్లుళ్ల సరదాల వినోదం
చూడతరమా మా పల్లె అందాల
సోయ గాలు
చూడతరమా సంక్రాంతి
హెూయలు
గురతుండే పోయే ప్రతి జ్ఞాపకం
నెమరు వేసుకో మిత్రమా మరో
సంవత్సరకాలం
మధురస్మృతులు మనకు
పంచెటందుకు వచ్చింది సంక్రాంతి
పోరండ్ల రాజేశం(రచయత)



# ముగ్గుల పోటీ, క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నా

## రామగుండం ఎమ్మెల్యే దంపతులు....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 13. ముగ్గుల పోటీ, క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, మక్కన్ సింగ్ సేవ సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేసి క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన యువకులను ప్రోత్సహించిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మనాలి ఠాకూర్.పాలకుర్తి మండలం సంక్రాంతి పండుగ సందర్భంగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బసంత్ నగర్ లో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీ, క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మక్కన్ సింగ్ సేవ సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ...సంక్రాంతి పండుగ సందర్భంగా పాలకుర్తి మండల ఆడపడుచులు అందరు ఇక్కడి వచ్చి ముగ్గులు వేసి , సంక్రాంతి పండుగ వాతావరణం తీసుకొచ్చిన మహిళలకు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు పాలకుర్తి మండల ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ గారు





మాట్లాడుతూ... సంక్రాంతి సందర్భంగా పాలకుర్తి మండల పరిధి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు , యువకులు, ఆడపడుచులు అందరూ పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రజలందరికి సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేసే కార్యక్రమం శ్రీమతి మనాలి ఠాకూర్ అధ్యక్షత వహించి, ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మీకు నేను మాట ఇస్తున్న జనవరి 26 నుండి తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోతున్నా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా మన ముందుకు రాబోతున్న తరుణంలో ఈ ప్రాంతంలో ఉన్న మీ అందరికీ, మీ మీ అర్హతలను బట్టి అందరికి ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు అయ్యే విధంగా ఉండబోతున్నాయి అని మీకు మాట ఇస్తున్న, ఇప్పటి వరకు మనం చూసాం ఒక్క గింజ తరుగు లేకుండా పూర్తి స్థాయిలో వడ్లు కొనుగోలు చేసి, సన్నాలకు 500 బోనస్ ఇచ్చిన ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అతి త్వరలో పాలకుర్తి రిజర్వాయర్ తీసుకొచ్చి, ప్రతి ఎకరానికి నీరు అందించి రైతుల గుండెల ఉన్న భారాన్ని తొలగించి,వారి కుటుంబాలకు అండగా ఉండ బోతున్న అనే విషయాన్ని మీకు తెలియజేస్తున్న అని తెలిపారు.బండల వాగు ప్రాజెక్టు సుమారుగా 250 కోట్ల వ్యయంతో పూర్తి చేసుకున్నాం , ఇట్టి విషయాన్ని తెలంగాణ భారీ నీటిపారుదల శాఖ మంత్రి దృష్టికి ఇదివరకే తీసుకెళ్లడం జరిగింది, వారు ఎప్పుడు సమయం ఇస్తే అప్పుడే బండల వాగు ప్రాజెక్టు ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అని అన్నారు.పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులకు అండగా నేను ఉన్న ప్రభుత్వ పథకాలు ప్రతి గ్రామంలో పారదర్శకంగా, అమలు అవడంలో ఎప్పటికప్పుడు మీరు పర్యవేక్షణ చేయవలిసిన అవసరం ఉంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.



# పాడి పరిశ్రమ అభివృద్ధికి పాటుపడాలి









## గ్రామాల్లో అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందాం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

వరంగల్:(జనం రిపోర్టర్ ): గ్రామాల్లో పాడి పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో శాంతి సేన రైతు పర్వస్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువుల అందాల పోటీల కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గేదెలను,పాడి ఆవులను, అనేక జాతులకు చెందిన పశువులను కుక్కలను,కోళ్లను పరిశీలించారు,అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు మాట్లాడుతూ గ్రామాల్లో పాడి పరిశ్రమ కూరగాయల పెంపకం అంతరించిపోతుందని గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి కోసం పాడి పరిశ్రమ,కోళ్ల పెంపకం చేపల పెంపకం వంటి ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని,చేలలో చిలకల్లో కూరగాయల మొక్కలను పెంచుకొని కుటుంబాలకు కొంత సహకారంగా ఉండాలని ప్రతి వస్తువు కొనుక్కునే విధంగా కాకుండా పాలు గుడ్లు కూరగాయలు కోళ్లు,వంటి వాటిని ఇళ్లలోనే సమకూర్చుకోవడం ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం పడదని సూచించారు అంతరించిపోతున్న సంస్కృతిని శాంతి సేన రైతు పరపతి సంఘం వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకం అని సుదించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అగ్రికల్చర్ ఏ డి ఏ,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదింటి అమ్మాయి పై చదువులకు వోపా చేయూత



చొప్పదండి, (జనం రిపోర్టర్ ):చొప్పదండి పట్టణంలో వోపా చొప్పదండి నియోజకవర్గ స్థాయి వోపా సర్వ సభ్య సమావేశం అద్యక్షులు పెద్దపెల్లి లక్ష్మణాచారి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పేద కుటుంబానికి చెందిన అమ్మాయి అయిన కుమారి మడుపు సాహిత్యకు పై చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరిగింది.వోపా చొప్పదండి నియోజకవర్గం నుండి రూ20000/ లు, వోపా కరీంనగర్ జిల్లా నుండి యాస్వాడ ఆంజయ్య ద్వారా దాదాపు 23620/–లు కలిపి మొత్తం రూ.43620/–లు సహాయం అందజేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వోపా జిల్లా అధ్యక్షులు గద్దె సత్యనారాయణ మరియు చొప్పదండి స్వర్ణకారసంఘ అధ్యక్షులు పోలోజి రామాంజనేయులు, కర్ర మరియు ఇనుము పారిశ్రామిక సహకార సంఘం అధ్యకులు గొల్లపెల్లి శంకరయ్య మరియు వోపా గౌరవ అధ్యక్షులు సామనపెల్లి శంకరస్వామి, ముఖ్య సలహాదారు గాలిపెల్లి బ్రహ్మనందం, వోపా మానకొండూరు అధ్యక్షులు మరియు జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు, చొప్పదండి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిలుకునూరి మహేష్, ఉపాధ్యక్షులు తిప్పర్తి శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి గోవులకొండ శ్రీనివాస్ నియోజక వర్గ బాధ్యులు వడ్లూరి బ్రహ్మనందం, ఇనుగుర్తి మునీంద్రాచార్యులు, నాగభూషణం, గోవులకొండ అనిల్, ఆంజనేయులు మొదలైన వారు పాల్గొన్నారు.

# కోడి పందాలు, పేకాట మరియు ఇతర జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు.. గుంటూరు సౌత్ డిఎస్పి మల్లికార్జున రావు గారు.



గుంటూరు(జనం రిపోర్టర్ ):సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గుంటూరు సౌత్ సబ్ డివిజన్ పరిధిలోని మండలాలు,గ్రామాలు, శివార్లు మరియు ఇతర ప్రాంతాలలో కోడిపందాలు,జూదాలు ఆడినా, ప్రోత్సహించిన మరియు సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని గుంటూరు సౌత్ సబ్ డివిజన్ డీఎస్పీ మల్లికార్జునరావు ఒక ప్రకటనలో హెచ్చరించినారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. గుంటూరు సౌత్ సబ్ డివిజన్ లో కోడి పందాలు జూదాలు తదితర అసాంఘిక కార్యకలాపాల కట్టడికి పోలీసు అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని గుంటూరు సౌత్ సబ్ డివిజన్ డిఎస్పి ఆదేశించారు. సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి సంక్రాంతి జరుపుకోవాలని, సాంప్రదాయ సంక్రాంతి క్రీడా పోటీలు ప్రజల్లో మంచి వాతావరణం పెంపొందిస్తాయన్నారు. గుంటూరు సౌత్ సబ్ డివిజన్ లో ఎవరైనా కోడి పందాలు నిర్వహించిన పందాల నిర్వహణకు స్థలాలు,భూములు ఇచ్చిన, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కొని తమ ఉజ్వల భవిష్యత్తును కావాలని నాశనం చేసుకుంటున్నారన్నారు. ఉద్యోగాలు పొందే సమయాలలో, పాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కోడి పందాలు, జూదం మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లుగా తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ - 100 కు గాని డయల్ -112 కు గాని లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారాన్ని అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఈ సందర్భంగా డీఎస్పీ మల్లికార్జున రావు గారు తెలియజేశారు.

## కబడ్డీ క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేసిన కాంగ్రెస్ నేత



అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ ఆడే క్రీడాకారులకు అమరచింత మండల కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ సోమవారం సాయంత్రము టీషర్ట్స్ ను పంపిణీ చేశారు.అమరచింత మండల కేంద్రంలోని కబడ్డీ ఆటను ప్రోత్సహిస్తూ కబడ్డీ ఆడే క్రీడాకారులకు గ్రౌండ్ టీం సభ్యులకు డ్రెస్ కోడ్ జెర్సీలు అందజేసినట్లు అరుణ్ కుమార్ తెలిపారు. ప్రతిరోజు గ్రౌండ్లో కబడ్డీ క్రీడపై మక్కువతో ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో అమరచింత పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలోబీసీ సెల్ అధ్యక్షుడు పోసిరి గారి విష్ణు ఎస్సీ సెల్ అధ్యక్షుడు జే ప్రకాశం, మాజీ మండల ప్రెసిడెంట్ యూత్ శ్యాం కుమార్ ,పాల్గొనడం కబడ్డీ టీమ్ కోచ్ జిలాని పాల్గొన్నారు.

## గ్రామస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎస్సై



అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):అమరచింత మండలం సింగంపేట గ్రామంలో గ్రామ యువకులు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం గ్రామస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను అమరచింత ఎస్సై సురేష్ ప్రారంభించారు. అనంతరం ఎస్సై సురేష్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడలపై యువత మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని దేహదారుద్యాన్ని కలిగిస్తాయని ఎస్ఐ అన్నారు. క్రికెట్ పోటీలో విజేతలైన జట్లకు బహుమతులను ఇచ్చేందుకు గ్రామంలోని కొందరు యువకులు దాతలుగా ముందుకు వచ్చినట్లు నారాయణ తెలిపారు. ఈ క్రీడలు రెండు రోజులపాటు జరుగుతాయని ఆయన తెలిపారు.

## జండా మోసిన వాడికి విలువలేదు !

## జండా మార్చినోడుకు మాత్రం గొప్ప గొప్ప స్థానాలు ?

### నరసింహారావుపాలెం ముకుమ్మడిగా టిడిపి కార్యకర్తలు రాజీనామా



చాట్రాయి, (జనం రిపోర్టర్ ):ఏలూరు జిల్లా, చాట్రాయి మండలం, నరశింహారావుపాలెం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ అందే కృష్ణ, పంచాయితీ వార్డు సభ్యులము, బూత్ ఇన్ ఛార్జీలు అందరము కలసి పార్టీ పదవులకు రాజీనామా సమర్పించుచున్నాము. అందులకు



గాను మాకు షుమారు 200 మంది మద్దతు తెలుపుచున్నారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకొని గత 40 సం?లుగా జెండాను మోస్తూ, పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు, పార్టీ సభ్యులకు ఎలాంటి పదవులు ఇవ్వకుండా, వారికి కావలసిన పనులు జరగకుండా ఉంటున్నాయి. గ్రామంలో పార్టీ గెలిచిన తరువాత పరిణామాలు తీవ్రంగా ఉన్నాయి. గ్రామంలో మన పార్టీ వారికి అవ్వవలసిన పట్టాదారు పాస్ పుస్తకములు రిజెక్ట్ చేయించి, వై.సి.పి వారి పట్టాదారు పాస్‌పుస్తకములు మంజూరు చేయించి ఉన్నారు. గతంలో వై.సి.పి లో ఉండి పార్టీ గెలిచిన తరువాత పార్టీలోకి వచ్చిన వ్యక్తికి నామినేటెడ్ పదవి అయిన సొసైటీ అధ్యక్ష పదవిని కట్టబెట్టారు.అలాగే గ్రామంలో వేయవలసిన సి.సి రోడ్లు గతంలో పెండింగ్ ఉన్న రోడ్లు పూర్తిచేయకుండా వాటిని నిలిపివేసి తన స్వంత ఇంటికి సిమెంటు రోడ్డు ఏర్పాటు చేసుకొనటమైనది. పార్టీ నుండి ఎటువంటిసమాచారం వచ్చినా గ్రామ పార్టీ అధ్యక్షునికి తెలియకుండా ఈ పనులు చేస్తున్నారు. కావున ఈపరిణామాల దృష్ట్యా పార్టీలో ఎప్పటి నుండో ఉండి, పార్టీ కోసం పని చేసేవారికి సహకారం లేకపోవడంతో మూకుమ్మడిగా ఈ రాజీనామాలు చేస్తున్నాము.

## సంక్రాంతి క్రీడా విజేతలకు జేకే సీట్

## ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ బహుమతులు ప్రధానం



ఎటపాక (జనం రిపోర్టర్ ):తెలుగువారి అతిపెద్ద పండుగ సుఖ సంతోషాలకు వేదిక సంక్రాంతి పండుగ సందర్భంగా అల్లూరి జిల్లా, ఎటపాక మండలం, నల్లకుంట గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీ, కుర్చీలాట, ఆర్చరీ, క్రికెట్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మొత్తంగా 20 వేల రూపాయల నగదును జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు చేతులు మీదుగా అందజేయడం జరిగింది. సోమవారం నల్లగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన బహుమతీ ప్రధానం కార్యక్రమంలో జమాల్ ఖాన్ పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి సంక్రాంతి పండుగ మాదిరిగానే గిరిజన ఆదివాసి సాంప్రదాయ పండుగలైన భూమి పండుగ, కేచ్చల పండుగ, పచ్చ పండుగ, దేవార ఉత్సవాలను ప్రతి ఒక్కరు జరుపుకోవాలని పూర్వీకుల ఆచార సాంప్రదాయాలను అలవర్చుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. యువకులు మహిళలు విద్యలో అభివృద్ధి చెంది సాంకేతిక నైపుణ్యాన్ని కలిగి ఉండాలని క్రమశిక్షణతో జీవితాన్ని కొనసాగించాలని,



విద్యలో రాణించి క్రీడల్లో విజేతలుగా నిలిచి ఉన్నత ఉద్యోగాలను పొందాలన్నారు. అనంతరం క్రికెట్, కుర్చీలాట, ఆర్చరీ, ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఎటపాక సిఐ కన్నప్పరాజు, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, మండల ఎంఈఓ సరీయం రాజులు. టీడీపి అరకు పార్లమెంట్ కార్యదర్శి పెనుబల్లి సాయిబాబు. ఎటపాక మండల ఎస్టీసెల్ నాయకులు కణితి మధు సర్పంచ్ తెల్లం రాములమ్మ, గౌరీ దేవిపేట సర్పంచ్ ఉలవాల శివ కనకరాజు, నాయకులు పి సాల్మన్ రాజు, అమరవరపు రాము చంద్రు రాజా కొమరం నాగేశ్వరరావు తేజ జంపన్న జెకె సి ట్రస్ట్ సభ్యులు ఎస్.కే.షాజహాన్ తదితరుల పాల్గొన్నారు.

## ఇది ప్రజాపాలన కాదు పోలీసుల పాలన నడుస్తుంది..

## మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్..



కరీంనగర్, (జనం రిపోర్టర్ ):ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదివారం రోజున జరిగిన సమీక్షా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారో చెప్పుకోలేని దయనీయస్థితి నెలకొన్నదని విమర్శించారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఉమ్మడి కరీంనగర్ వేదిక సాక్షిగా ఎమ్మెల్యే సంజయ్‌ను దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీకి,ఎమ్మెల్యే పదవికి,రాజీనామా చేసి గెలిచి మాట్లాడాలని నిలదీసి అడిగాడు కౌశిక్ రెడ్డి.రాజీనామా చేసే దమ్ముందా?.అని నిలదీసినందుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై మూడు కేసులు నమోదు చేయడం అన్యాయం.బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌ని నీది ఏ పార్టీ.. రాజీనామా చేసే దమ్ముందా? అంటూ నిలదీసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు ఎమ్మెల్యే పాడి కౌశిక్ మాట్లడినదంట్లో తప్పేముందని మండిపడ్డారు.ప్రశ్నిస్తే అరెస్టులు నిరంకుశానికి నిదర్శనం.యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కా ర్యాలయంపై కాంగ్రెస్ మూకల దాడిని కండిచిన సుంకె రవిశంకర్.ప్రజా సంక్షేమంలో విఫలమైన రేవంత్ రెడ్డి వాటిని కప్పిపుచ్చుకునేందుకు హింసాత్మక చర్యలకు తెగిస్తున్నాడు.ఇంత దారుణమా? ఇంత అన్యాయమా?చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గారి చిత్రపటాన్ని కిందగొడతారా?ఇందుకా తెలంగాణ తెచ్చుకుంది?అసలు ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది? రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడు?ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రతిపక్ష పార్టీ కార్యాలయంపై దాడులు చేయడమేనా? యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని ప్రతిఒక్కరూ ఖండించాలని ఆయన కోరారు.

## రాజకీయాలలో వీరవల్లి ఉన్నత స్థాయికి చేరుకోవాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):నల్లూరిపాలెం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వీరవల్లి శివరామకృష్ణ రాజకీయాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆకాంక్షించారు. సోమవారం వీరవల్లి శివరామకృష్ణ జన్మదిన వేడుకలను సంక్రాంతి సంబరాల మధ్య నిర్వహించారు. మంత్రి అనగాని ఆధ్వర్యంలో 10 కేజీల కేక్ ను కత్తిరించి శివరామకృష్ణ కు తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లూరుపాలెం చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి శివరామకృష్ణ పేదలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకొని ప్రజాసేవకు అంకితం కావాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అనగాని అభిమానులు శివరామకృష్ణ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## 50 లక్షలతో రైల్వే స్టేషన్,గత ప్రభుత్వం రామగుండనికి చీకటి మాయం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మీ కొడుకుగా రామగుండానికి వెలుగునిచ్చే కార్యక్రమం చేస్తా ఉన్న....

## -ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 13. 2 కోట్లతో రామగుండం జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్, అంతర్గాం, పాలకుర్తి మండలం లో గ్రామాలలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తుల కోసం 15 కోట్లు



మంజూరు.పాలకుర్తి అంతర్గం మండలం సంబంధించిన రైతు కుటుంబాల కోసం లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చి రైతుల జీవితాలలో వెలుగును నింపాలనే లక్ష్యమే రాజ్ ఠాగూర్ లక్ష్యం.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామగుండం నియోజవర్గం లో ఎన్ టి పి సి ల నిర్మాణ లకు 100 కోట్లు, పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రోడ్ల



నిర్మాణానికి 100 కోట్లు, డి ఎం ఎస్ టి నిధుల ద్వారా 20 కోట్లు, ఈజీఎస్ ద్వారా నాలుగు కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభంచాబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలు అన్ని అమలు చేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో 20 డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ , 20వ. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరి శెట్టి సతీష్ , రామగుండం సంబంధించిన నాయకులు, కార్పొరేటర్లు ,సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు ,వివిధ విభాగాల అధ్యక్షులు,తదితరులు ఉన్నారు.

## లింగాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్ ఆహ్వానం మేరకు శ్రీ గుదరంగా నాయక ధనుష్మస మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 13. శ్రీ గోదా రంగానాయక ధనుర్మాస మహెూత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,



రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాగూర్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## ప్రజలందరు సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలి



నార్పల,(జనం రిపోర్టర్ ):..ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలిభోగ భాగ్యాల భోగి.. సుఖ సంతోషాల సంక్రాంతి.. కమ్మని వంటల కనుమ.. కలబోసి అందరి ఇంట ఆనందం వెల్లివిరియాలని అనంతపురము జిల్లా వైసీపీ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శింగనమల నియోజకవర్గ ప్రజలకు మరియు అనంతపురం జిల్లా ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి' అని పేర్కొన్నారు. పండుగ సంబరాలతో తెలుగులోగిళు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న మాటకు కట్టుబడి దేశచరిత్రలో ఏ రాష్ట్రంలోనూ చేయని విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నదాతల సంక్షేమానికి చర్యలు తీసుకున్నారని సాంబశివారెడ్డి గుర్తు చేశారు. ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

## లంకాల గ్రామంలో ట్రాక్టర్స్ రివర్స్ గేర్ పోటీలు



అమరచింత నర్వ (జనం రిపోర్టర్ ):సంక్రాంతి సంబరాలలో భాగంగా లంకాల గ్రామం లో సోమవారం ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి, బహుమతుల దాత నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ పాల్గొని ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.మొదటి




బహుమతి 5 తొలాల వెండి,రెండవ బహుమతి 4 తొలాల వెండి,మూడవ బహుమతి 3 తొలల వెండి . ఇట్టి పోటీ కార్యక్రమంలోవివిధ గ్రామాల నుండి 69 ట్రాక్టర్ డ్రైవర్లు పాల్గొనడం జరిగింది. మొదటి బహుమతి వీరపట్నం వెంకటేష్ రెండవ బహుమతి దుప్పలి వెంకటేష్ లంకాలమూడవ బహుమతి పల్లెగడ్డ రవి విజేతలుగా నిలిచారు. ఇట్టి కార్యక్రమంలో లంకాల గ్రామ పెద్దలు యువకులు లంకాల ట్రాక్టర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## కరణం వంశీ రాజ్ గారి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):హోప్ ఫౌండేషన్ గౌరవ సభ్యులు, బాపట్ల జిల్లా రేపల్లె వాస్తవ్యులు శ్రీ గాదె విజయ్ కుమార్ గారి పెద్దమ్మాయి సాయి హిమజ గారి భర్త శ్రీ కరణం వంశీ రాజ్ గారి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ఏరియాలో భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది దీని సందర్భంగా ఫౌండర్ నరసింహారావు మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న వంశీ రాజ్ పుట్టినరోజు శుభాకాంక్షలు వీరి పుట్టినరోజుకు ఫౌండేషన్ తరపున నిరుపేదలకు భోజనం ఏర్పాటు చేసిన శ్రీ గాదె విజయ్ కుమార్ గారు మరియు వారి కుటుంబ సభ్యులు పేరుపేరునా ఈ భోజనం అందుకున్న నిరుపేదల తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, శ్రీను, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పేకాట స్థావరంపై దాడీ 12 మంది అరెస్ట్



వేటపాలెం (జనం రిపోర్టర్ ): పేకాట స్థావరంపై దాడి చేసి 12 మంది అరెస్టు చేసినట్లు వేటపాలెం ఎస్ ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని విఘ్నేశ్వర కాలనీలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో తన సిబ్బంది తో పేకాట శిబిరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.16,100/- నగదును సీజ్ చేసినారు తెలిపారు. సంక్రాంతి ముసుగులో జరిగే అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో కోడిపందాలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేసేందు చీరాల సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు విస్తృతంగా పెట్రోలింగ్ నిరసిస్తున్నామన్నారు. మండలం లో ఎక్కడైనా కోడి పందాలు ఆడిన పేకాట ఆడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## వైభవంగా శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామి కళ్యాణం



నందలూరు,(జనం రిపోర్టర్ ):నందలూరు గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద సోమవారం శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. యంబలూరు అనిల్ కుమార్, రాధిక దంపతులు ఈ కళ్యాణమునకు ఉభయ దారులుగా వ్యవహరించారు. పండితులు రామచంద్రయ్య వేదమంత్రాలు నడుమ, భక్తుల గోవింద నామస్మరణ ల మధ్య కళ్యాణం కమనీయంగా జరిగింది. కళ్యాణం అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె మోహన్, సుబ్బారాయుడు, శ్రీను, సుబ్బారాయుడు ఈ కళ్యాణానికి లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ వారు సహకరించారు.

## లింగాపూర్ గ్రామంలో గుండె నొప్పి చికిత్స చేయించు కొన్న గంగారపు వెంకటేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం జనవరి 13.గత నెల రోజుల క్రితం గుండె నొప్పి వచ్చి చికిత్స చేయించుకుని,లింగాపూర్ గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న పబ్లిక్ న్యూస్ రిపోర్టర్ గంగారపు వెంకటేష్ ని తన స్వగృహం లింగాపూర్ లో కలిసి పరామర్శించి,ఏ ఆపద వచ్చినా నేను ఉన్నాను అని ధైర్యం ఇచ్చిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, వారి వెంట అంతర్గాం ఎస్ ఐ వెంకట్, ఈదునూరి హరిప్రసాద్ ,ఇసంపెల్లి అంజులు గౌస్ ,జగన్ మోహన్ రావు, అర్శనపెల్లి శ్రీనివాస్, కాసర్ల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## లింగగిరి శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి గోదారంగనాథుల కళ్యాణం

### కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి- సృజన నూతన దంపతులు



వరంగల్: (జనం రిపోర్టర్ ):వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,లింగగిరి గ్రామంలో శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి-సృజన నూతన దంపతులు పాల్గొన్నారు.సంక్రాంతి పర్వదినంలో జరిగే జాతరలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అందులో భాగంగా 13న కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.14 సంక్రాంతి రోజు ఎడ్ల బండ్లు తిప్పి, 15న స్వామివారిని ఊరేగింపు నిర్వహిస్తారు. సోమవారం జరిగిన కళ్యాణ మహోత్సవంలో ఎస్సై దంపతులతో పాటు, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## : మండలంలో ఘనంగా భోగి పండుగ



నందలూరు,(జనం రిపోర్టర్ ):మండలంలోని ప్రజలు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం తెల్లవారుజామున మొదటి రోజు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ళ ముందర పెద్దగా భోగి మంటలు వేశారు. పలువురు అదే మంటలలో నీటిని కాచుకొని స్నానాలు ఆచరించారు. మహిళలు ఇళ్ళ ముందర రంగవల్లులతో అలంకరించారు. చేసిన పిండి వంటలను దేవుని గదిలో ఉంచి ఇళ్లలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. యువత ఉత్సాహంగా పోటీలు పడి భోగి మంటలు వేశారు. ఇంటిలోని పాత వస్తువులు, ఇతరత్రా పనికిరాని సామాగ్రినంత మంటల్లో వేసి ఆనందపడ్డారు. హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై లతోపాటు ఇతర దేశాలలో ఉన్నవారు సైతం సంక్రాంతి పండుగకు వారి గ్రామాలకు చేరుకోవడంతో మండలంలో ప్రజలు ఆనందోత్సహాల మధ్య పండుగ జరుపుకున్నారు.

## ఈ నెల 18 న. జరిగే రెండు ఐఎఫ్టీయు ల విలీ సభ ను జయప్రదం చేయండి....

### ఐఎఫ్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అశోక్.....




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 13. 8వ. కాలనీ లో ఐఎఫ్టియు విలీన సభ విజయవంతం చేయాలని, పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అశోక్. పాల్గొని మాట్లాడుతూ... నిర్దిష్ట రాజకీయ లక్ష్యం కలిగిన స్పష్టమైన విధానాలతో బలమైన విప్లవ కార్మికో ద్యమ నిర్మాణం విస్తరణకై, ఐఎఫ్టీయు కృషి చేసిందన్నారు. ఈ క్రమంలో కార్మికుల సమస్యలపై సుదీర్ఘ ఉద్యమాలు నడిపిందని, చారిత్రక పోరాటాలు చేసిందని, అనేక విజయాలు సాధించిందని, త్యాగపూరిత సంస్థగా ఎదుగుతూ అశేష కార్మికుల అభిమానం పొందిందని ఐఎఫ్టీయు కార్మిక వర్గంలో బలమైన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు. నాలుగు దశాబ్దాలుగా కార్మికులకు నాయకత్వం వహిస్తూ బలమైన విప్లవ కార్మికోద్యమం నిర్మాణానికి కృషి చేసిందన్నారు. ఈ క్రమంలో జనవరి 18న. కొత్తగూడెంలో రెండు ఐఎఫ్టియు విప్లవ సంస్థలు ఐక్యత సభను నిర్వహిస్తున్న సందర్భంగా అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని,సభను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జి సామి, కే రాజేశ్వరి, ఆర్ మదనమ్మ, అక్క పాక రాయమల్లు, జి కొమరమ్మ, ఏ నరేష్, రాణి, లక్ష్మి, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడీ 12 మంది అరెస్ట్



వేటపాలెం జనవరి 13 ( జనం రిపోర్టర్ ): పేకాట స్థావరంపై దాడి చేసి 12 మంది అరెస్టు చేసినట్లు వేటపాలెం ఎస్ ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని విఘ్నేశ్వర కాలనీలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో తన సిబ్బంది తో పేకాట శిబిరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.16,100/- నగదును సీజ్ చేసినారు తెలిపారు. సంక్రాంతి ముసుగులో జరిగే అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో కోడిపందాలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేసేందు చీరాల సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు విస్తృతంగా పెట్రోలింగ్ నిరసిస్తున్నామన్నారు. మండలం లో ఎక్కడైనా కోడి పందాలు ఆడిన పేకాట ఆడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## శ్రీ మృత్యుంజయేశ్వర స్వామికి రుద్రాభిషేకము



నందలూరు, ( జనం రిపోర్టర్ ):నందలూరు రైల్వే కేంద్రంలోని రైల్వే ఇన్స్టిట్యూట్ ప్రక్కనే వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీ మృత్యుంజయెశ్వర స్వామికి రుద్రాభిషేకము ఆలయ అర్చకులు సరస రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భోగి పండగ సందర్భంగా భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరగా తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన నవాబుపేట్ మండల డైరెక్టర్ కండాడ నరసింహారెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ):నవాబుపేట్ మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందాడ నరసింహారెడ్డి మాట్లాడుతూ నవాబ్పేట్ మండల పరిధిలోని వివిధ గ్రామ రైతన్నలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ రైతులే రాజ్యం అంటూ రైతులు లేనిది తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ రైతులని రాజ్యము లేదంటున్న అటువంటి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందాడ నరసింహారెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న రైతులు లేని రాజ్యమే లేదంటున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో లేనిదే కాదంటున్న తెలంగాణ రాష్ట్రంలోని రైతులు ఉంటేనే రాజ్యమే ఏరుతారు అంటున్నా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల లోపల ఉన్నటువంటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలను ఎలాంటి నెరవేర్చని సందర్భంగా మాటలతో మూటలు కట్టిన బి ఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు అందరికీ ఎలాంటి సేవలు ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను ప్రజలకు అన్ని విధంగా చేయని ప్రభుత్వం అన్నారు. దానిని దృష్టిలో ఉంచుకున్న శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదాయములకి తీసుకువచ్చినట్లైతే పేద ప్రజలు అందరికీ ఉన్నత స్థాయిలో ఉంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. దానిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉన్నటువంటి నాయకులు మరియు కార్యకర్తలు అందరూ ఆదేశాలను మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. నవాబుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్నటువంటి రైతన్నలను ఆదర్శంగా తీర్చుకునే దిద్దే విధంగా డైరెక్టర్లు పనిచేయాలని నవాబుపేట్ మండల పరిధిలోని ఉన్నటువంటి డైరెక్టర్ కందడ నరసింహారెడ్డి పేర్కొన్నారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు ఎలాంటిది లేదని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి పని మిషన్ భగీరథ తెలంగాణ రాష్ట్రంలోనూ ఉన్నటువంటి ఈ ఒక్క పని తప్ప ఎలాంటి పనులు లేవని డైరెక్టర్ నరసింహ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులు ఎన్నో రకాలుగా ఉన్నాయి అని అనుకుంటున్నా. వాటిని పక్కనపెట్టి రైతులు ప్రభుత్వ పరంగా ఆధ్వర్యంలో రావాలనుకుంటే రైతులే రాజ్యం అంటున్న శుభ సందర్భంగా నవాబుపేట మండల పరిధిలోని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందాడ నరసింహారెడ్డి మాట్లాడుతూ గతంలోన ఉన్నటువంటి ఎలాంటి ప్రభుత్వాలు ప్రజలకు అందుబాటు లేకున్నా శుభ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా, ప్రజలకు అందించే పథకాలు, గ్రామాలలో నూతనంగా ఇండ్లు, డ్రైనేజీ, త్రాగడానికి నీరు, ఉండటానికి ఇల్లు, పొందడానికి ప్రభుత్వం పథకాలు, ఇవి అన్ని అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా ఉంటుందని నవాబుపేట మండలో లోని వివిధ గ్రామ ప్రజలందరూ ఆనందంగా ఉండి మకర సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందాడ నరసింహారెడ్డి పేర్కొన్నారు. నవాబుపేట మండ పరిధిలోని వివిధ గ్రామాలలో ఎలాంటి రైతులకు ఇబ్బందులు ఉన్నా వెంటనే నవపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వారి డైరెక్టర్లు అందుబాటులో ఉంటున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్ పేర్కొన్నారు. రాథోడ్ గీతా సింగ్ మాట్లాడుతూ నవాబుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి రైతులందరికీ చేదోడుగా వాదోడుగా ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అండ దండాలుగా ఉంటుందని నవాబుపేట మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సామా పద్మ వెంకటరెడ్డి, తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందినమాజీ ఎంపీటీసీ కందడ పద్మ నాగిరెడ్డి,నవాబుపేట మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సామ పద్మ వెంకటరెడ్డి నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య. బి బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మధుసూదన్ రెడ్డి, నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, కొండల్ యాదవ్,చిట్టి గిద్ద మాజీ ఎంపీటీసీ ఇక్బాల్, ఆర్కతల మాజీ ఎంపిటిసి తలారి యాదయ్య,మాజీ సర్పంచ్ వడ్డె రాములు, నవాబుపేట మండల పరిధిలోని రైతన్నలు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నటువంటి నవాబుపేట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందడ నరసింహారెడ్డి నవాబుపేట మండల రైతు సోదరులు అందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ముగిసిన ప్రెస్ క్లబ్ క్రికెట్ టోర్నమెంట్



మడకశిర( జనం రిపోర్టర్ ):శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన విఐపి టోర్నమెంట్లో విజేత విద్యుత్ శాఖ డిపార్ట్మెంట్, రన్నర్స్ గా నిలిచిన పొలిటీషియన్ జట్టు. ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి,అర్బన్ సీఐ రాగిరి రామయ్య, టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,చేతులమీదుగా విజేతలకు షీల్డ్ బహుకరణ. ఈ టోర్నమెంట్లో అత్యంత అద్భుతంగా బ్యాటింగ్ చేసిన గిరికు బెస్ట్ బ్యాట్స్మెన్ అవార్డు, బెస్ట్ బౌలర్ గా బెస్ట్ బౌలర్ గా వెంకీ , మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా భక్త ర్ కు ముఖ్య అతిథులచే షీల్డ్ బహుకరణ అందించారు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అర్బన్ సీఐ రాగిరి రామయ్య టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తదితరులకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కెప్టెన్ వేణు, వైస్ కెప్టెన్ ఇర్ఫాన్ భాష , ఏపీడబ్ల్యూజేయు జిల్లా కమిటీ మెంబర్ డాక్టర్ ఆంజనేయులు, మడకశిర ఏపీడబ్ల్యూజె అధ్యక్షులు వార్త రామాంజనేయులు, వైస్ కెప్టెన్ ఇర్ఫాన్ భాష ,టీవీ9 రిపోర్టర్ లోకేష్ చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ టోర్నమెంట్ కు న్యాయ నిర్ణీతలుగా నిర్వహించినటువంటి నవీద్ ,సోముకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీఐ రాగిరి రామయ్య చేతుల మీదుగా షీల్డ్ బహుకరణ అందించారు. మూడు రోజులపాటు జరిగిన విఐపి టోర్నమెంట్లో ప్రతి జట్టు తమ అత్యుత్తమ ప్రదర్శన చేసారు. ఈ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించినటువంటి ప్రెస్ క్లబ్ వారికి అలాగే అన్ని డిపార్ట్మెంట్ వారికి ప్రెస్ క్లబ్ వారిచే ధన్యవాదాలు తెలియపరుస్తున్నారు. ఇలాంటి ఒక విఐపి టోర్నమెంట్ ప్రతి సంవత్సరం జరిపించాలని పోలీస్ డిపార్ట్మెంట్ ప్రెస్ క్లబ్ డిపార్ట్మెంట్ ఆలోచన చాలా మంచిది . ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరూ కూడా తెలియజేశారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ భారం అంతా కూడా నిర్వహించిన బి.ఆర్.కె రిపోర్టర్ వేణుకి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఘనంగా సత్కరించారు. ఈ టోర్నమెంట్ కు న్యాయ నిర్ణేతలుగా నిర్వహించినటువంటి నవీద్ ,సోముకి సీఐ రాగిరి రామయ్య చేతులమీదుగా షీల్డ్ బహుకరించడం ఆనందదాయకం.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి మాట్లాడుతూ మడకశిర జూనియర్ కళాశాల మైదానంలో ప్రహరీ గోడ, ట్రాక్ కూడా నిర్మాణం చేపట్టడానికి నాతో పాటు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ టోర్నమెంట్ కు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన అర్బన్ సీఐ రాగిరి రామయ్య, రూరల్ సీఐ రాజ్ కుమార్ తో పాటు సాక్షి కృష్ణారెడ్డి,కేపీ హొటల్ మంజు, లక్ష్మీ విలాస్ హొటల్ నాగేష్, మీడియా కోఆర్డినేటర్ బ్యాగర్లపల్లి రవి లకు ప్రెస్ క్లబ్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ టోర్నమెంట్ విజయవంతంగా కావడానికి ప్రెస్ క్రికెట్ టీం ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలు అందించారు వారందరికీ కూడా ప్రెస్ క్లబ్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## సంక్రాంతి వేడుకలు ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గము శాసనసభ్యురాలు వరపుల సత్యప్రభ రాజా సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా ప్రత్తిపాడు టిడిపి కార్యాలయం వద్ద భోగి పండుగ వేడుకను ఎన్డీఏ కూటమి శ్రేణులతో కలిసి నిర్వహించారు. నియోజవర్గ ప్రజల కష్టాలు, బాధలు, సమస్యలు భోగిమంటల్లో పడి కాలిపోవాలని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో, భోగ



భాగ్యాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ, నియోజవర్గ సంక్షేమాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు, సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా ఎన్డీఏ శ్రేణులతో కలిసి కోడిపందాలకు సూచికగా పందెంకోడితో సరదాగా కొద్దిసేపు బరిలో నిలిచారు. నియోజవర్గ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమాలిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





ఏలేశ్వరం,( జనం రిపోర్టర్ ):సంప్రదాయ సంక్రాంతి పోటీల్లో భాగంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు,జిల్లా కార్యదర్శి పెంటకోట మోహన్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.గ్రామ జనసేన నాయకులు కోరుకొండ అప్పారావు,కోలా వీరబాబు,కోరుకొండ శ్రీను,మాగాపు రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలలో 38 మంది మహిళలు చిన్నారులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణయేతల సమక్షంలో ఎంపిక చేపట్టారు.ప్రథమ,ద్వితీయ, తృతీయ విజేతలకు నాయకుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ప్రథమ బహుమతి మగాపు సరోజకు నాలుగు తులాల వెండి గ్లాసు కోరుకొండ అప్పారావు బహుకరించగా,ద్వితీయ బహుమతి దాడిశెట్టి నందినికి మూడు తులాల వెండి గ్లాసు కోలా వీరబాబు బహుకరించారు.తృతీయ బహుమతి లోలగల సుహాసినికి అందజేశారు.పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వరుపుల తమ్మయ్య బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాలలో సాంప్రదాయ సంక్రాంతి జరుపుకోవాలని అన్నారు.ఈ ముగ్గుల పోటీలు ద్వారా మహిళలు చిన్నారులు మరింత ఉత్తేజంగా సంక్రాంతి వాతావరణం తీసుకొచ్చారని ఈ సందర్భంగా అన్నార.ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణయేతలు సుబ్బారావు, నూకరాజు, ఈశ్వరరావు,రాము, జనసేన నాయకులు వరుపులు సాయికిరణ్,ఇంద్రయ్య, కోరుకొండ శ్రీను,కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరంలో యన్ డి ఏ కూటమి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ):సంప్రదాయ సంక్రాంతి పోటీల్లో భాగంగా తెలుగుదేశం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహించారు.కూటమి నేతలు బస్సా ప్రసాద్ మైరాల కనకారావు గంగిరెడ్ల మణికంఠ ఆకుల నాని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో యర్రవరం,కొత్త యర్రవరం గ్రామలనుండి 52 మంది మహిళలు చిన్నారులు పాల్గొన్నారు. ప్రథమ,ద్వితీయ, తృతీయ విజేతలకు నాయకుల చేతుల మీదుగా బహుమతులు అందజెశారు. ప్రథమ బహుమతి.బోదిరెడ్డి వెంకటలక్ష్మికి గ్రైండర్ ను బస్సా ప్రసాద్ బహుకరించగా,ద్వితీయ బహుమతి కర్రి భవానికి మిక్సీని మైరాల కనకారవు, బహుకరించారు.తృతీయ బహుమతి ఉగ్గిరాల పార్వతి కి రైస్ కుక్కర్ ను గంగిరెడ్ల మణికంఠ ఆకుల నాని లు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాలలో సాంప్రదాయ సంక్రాంతి జరుపుకోవాలని అన్నారు.ఈ ముగ్గుల పోటీలు ద్వారా మహిళలు చిన్నారులు మరింత ఉత్తేజంగా సంక్రాంతి వాతావరణం తీసుకొచ్చారని ఈ సందర్భంగా అన్నారు.ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణయేతగా సుహాసిని వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో తోట హరి,రామిశెట్టి బాబీ, కేలంగి సత్తిబాబు. పలువురుకూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫుల్ మామిడి గ్రామంలో నారే గూడెం ప్రణవి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బాబాయ్ గౌతమ్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ): నవాబుపేట్ మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలో నారే గూడెం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలోపల ఉన్నటువంటి ప్రణవి రెండవ సంవత్సరాలు పుట్టినరోజు పండుగను ఘనంగా జరుపుకుంటున్న వారి కుటుంబ ఆధ్వర్యంలో ఉన్నటువంటి ప్రణవి బాబాయ్ నారెగూడెం గౌతమ్ వారి ఆధ్వర్యంలో పుట్టినరోజు శుభ సందర్భంగా కేక్ కటింగ్ ను జరిపారు. చిన్నారి నారే గూడెం ప్రణవి ఆమె యొక్క తండ్రి గోవర్ధన్ తల్లి కవిత ప్రణవికి చేతోడు వాదోడుగా ఉంటున్నటువంటి మేనత్త అశ్విని ఎల్లవేళల ఆమెకు చేదుర్గవాదులుగా ఉంటున్నటువంటి సమయ కాలంలో ప్రణవికి అన్న దండాలుగా ఉంటుందని ఆమె అన్నారు. ఆమెతో పాటు ఉన్నటువంటి వారి నాయనమ్మ నాగలక్ష్మి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రణవికి చేతులు వాదులుగా ఉంటూ ఆమె కోరికలు తీర్చుతున్నారని ఆమె అన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆధ్వర్యంలో మకర సంక్రాంతి శుభ సందర్భంగా తెలిపారు. ఇలాంటి ప్రణవి పుట్టినరోజు శుభాకాంక్షలు ప్రతి సంవత్సరము ఇలాగే సంక్రాంతి పండుగ నుండి ప్రతి సంవత్సరం జీవితాంతం ఆమె యొక్క జన్మదిన శుభాకాంక్షలు జరుపుకోవాలని అమ్మాయి ఒక బాబాయి గౌతమ్ పేర్కొన్నారు.

## ప్రజలందరూ భోగభాగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):ప్రజలందరూ బొగభాగ్యాలతో సుఖశాంతులతో పాడిపంటలతో ,పిల్లాపాపలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నామని రాష్ట్ర మాజీ మంత్రి ,మాజీ రాజ్యసభసభ్యుడు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు సోమవారం ఆయన స్వగృహంలో బోగిపండుగా సందర్భంగా అభిమానులు ,కుటుంబ సభ్యులతో కలసి బోగి మంటలు వేశారు . అనంతరం కోడిపందేలు క్రీడను వేసి తిలకించారు.

## యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘంలో శ్రీ భక్త మార్కండేయ గణపతి నవగ్రహ దేవాలయ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 13నిర్మాణం కొరకు శ్రీమతి శ్రీ మిరియాల లక్ష్మి కీ.శే నాగరాజు రత్నయ్య యాదగిరిగుట్ట 100116=00 ఒక లక్ష నూట పదహారు రూపాయలు విరాళంగా ఇచ్చినారు వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా వారిపై ఉండాలని కోరుతున్నాము ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు అఖిల భారత పద్మశాలి అన్న సత్రం కార్యనిర్వాహక అధ్యక్షుడు దికొండ జోగయ్య యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి దీకొండ వెంకటేష్ ఉపాధ్యక్షులు ఎర్రగుంట్ల శేఖర్ సహాయ కార్యదర్శి ఎక్కలదేవి భాస్కర్ అఖిల భారత పద్మశాలి అన్న సత్రం కోశాధికారి బడుగు మల్లేష్ సహాయ కార్యదర్శి గుజ్జ బలరాం ధర్మకర్తలు గుజ్జ నిర్మల భోగ పురుషోత్తం పులగం కైలాసం గారు మరియు పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఎక్కలదేవి నరహరి దుస్స యాదగిరి ఆర్టీసీ పాల్గొన్నారు

## పార్టీకి మరింతగా కష్టపడాలి.. వైఎస్సార్సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం ఇంచార్జ్ :వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల విడుదల చేసిన జిల్లా కమిటీలో కళ్యాణదుర్గం నేతలకు సముచిత కల్పించిన విషయం విదితమే.కళ్యాణదుర్గంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామిలు వివిధ హోదాల్లో కమిటీలో చోటు దక్కించుకున్న అధికార ప్రతినిధి ముదిగల్లుకు చెందిన గోపారం. శ్రీనివాసులు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కోనాపురం గంగాధర, జనరల్ సెక్రటరీగా ములకలనూరు బోయ తిమ్మరాయుడు, ఆర్గనైజేషనల్ సెక్రటరీతలారి సత్యప్ప, యాక్టివిటీ సెక్రటరీ పి.ఆనంద్ చౌదరిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు...జై తలారి రంగయ్య...జై వైయస్ జగన్మోహన్ రెడ్డి...వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వర్ధిల్లాలి

## మండలంలో అంబరాన్నంటిన ... భోగిమంటలు.

గడివేముల నంద్యాలజిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో భోగి పండుగ సంబరాలు అంబరాన్ని మిన్నంటాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా తమ గృహాలకు విచ్చేసిన బంధుమిత్రులతో,నూతన వధూవరులతో,పిల్లాపాపలతో కళకళలాడుతున్నాయి.భోగి పండుగ సందర్భంగా బంధుమిత్రులతో ఆనందాన్ని పంచుకుంటూ తెల్లవారుజామున నుండి ప్రజలు గృహాల ముందు చిన్న,పెద్ద అన్న తారతమ్యం లేకుండా చలిపులిని ప్రారదోలుతూ తాటి మట్టలతో భోగి మంటలు వేసుకుని ఆనందంగా ముచ్చటించుకుంటూ గడిపిన అనంతరం స్నానాలాచరించి నూతన వస్త్రాలు ధరించి పిల్లలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని రేగిపండ్లు,ద్రాక్షపండ్లు,చెరుకుగడలతో అభిషేకంచేస్తూ ఆశీర్వదించారు.మహిళలు తెల్లవారుజామునే గృహాల ముందు రంగురంగుల రంగవల్లికలతో భోగిమంటల ప్రతిమలపై గొబ్బెమ్మలు ఉంచి పూలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజించారు.భోగి పండుగ సందర్భంగా దక్షిణ కాశీ క్షేత్రమైన శ్రీ దుర్గ భోగేశ్వర స్వామి వారి సన్నిధానంలో స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక హోమాలు మరియు అభిషేకాలు నిర్వహించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల నందు 6 వతరగతి నుండి 9 వతరగతి విద్యార్థినిలకు రంగవల్లిక పోటీలను నిర్వహించి రంగవల్లిక పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు పాఠశాల కరస్పాండెంట్ ఏం.రామేశ్వరరావు,ఏవో. ఎంబీఎన్.రాఘవేంద్రరావు బహుమతులను అందజేశారు.

## నేడునిర్వహించే 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' రద్దు: ఎస్పీ

కళ్యాణదుర్గం ఇంచార్జ్( జరగాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను రద్దు చేస్తున్నట్లు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ కుమార్ పేర్కొన్నారు రేపు భోగి సందర్భంగా సెలవు రోజు కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్లు కళ్యాణదుర్గం రూహుల్లా

## అనాధలు కు ఆహారం అందజేత.

రావికమత్):కొత్త కోట కు చెందిన హెల్పింగ్ హ్యాండ్ ఫర్ పూర్ పీపుల్ సంఘం ప్రతినిధులు బీఎన్ రోడ్డు లో సంచరించే దివ్యాంగులు, అనాధలు ,బిక్షాటన చేసే 200 మందికి సోమవారం అన్నధానం చేశారు. సంఘ వాలంటీర్లు కొత్త కోట నుంచి రోలు గుంట ,కంచుగుమ్మల ,చెట్టుపల్లి ,నర్సీపట్నం తదితర ప్రాంతాల్లో బిక్షాటన చేసే వారిని గుర్తించి ఆహార పోట్లాలు అందచేశారు. పెద్దబొడ్డేపల్లి ,కొవ్వూరు అనాధ శరణాలయంలో ఆహార పోట్లాలు పంపిణీ చేశారు. ఈ సంఘం అధ్యక్షులు గట్టెడ్డి. నాగేశ్వరరావు ,ఫౌండర్ ఆనంద్ , వైస్ ప్రెసిడెంట్ బద్రి ,మరియు సభ్యులు ,దేవి ,జగదీష్,,రాజా ,కోర్రా గణేష్ తదితరులు పోల్గోన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ సంక్రాంతి సంబరాలు!

### రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం.లత!

### విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు!

విశాఖపట్నంనిరంతరం జర్నలిస్ట్ సమస్యలపై పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షురాలుఎం. లత అలాగే విశాఖ జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు కిరణ్ కుమార్,,సురేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులకు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.. కార్యవర్గంలో ఉన్నా సభ్యుల దంపతులకు బట్టలు,స్వీట్స్, క్యాలెండర్ పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం. లత మాట్లాడుతు ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమ ధ్యేయంగా వారి సమస్య పట్ల నిరంతరం ఏపీ ఎం ఎఫ్ పోరాడుతూ ఉంటుందని కార్యవర్గ సభ్యులు కూడా ఐక్యమత్యంతో సహాయ సహకారాలు అందించాలని కోరారు... విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్ కుమార్,సురేష్ మాట్లాడుతు సంక్రాంతి సందర్భంగా విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు ఫెడరేషన్ లో ఉత్సాహంగా పనిచేయాలని, అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తారని ఉద్దేశంతో జిల్లా కార్యవర్గానికి సంక్రాంతి కానుక అందించమని అలాగే రానున్న రోజుల్లో ఉగాది సంబరాలు జిల్లా కార్యవర్గం తో పాటు సభ్యులతో కలిపి ఘనంగా నిర్వహిస్తామని.. ఫెడరేషన్ సభ్యులందరూ కలిసిమెలిసి ఉంటే రానున్న రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు వెళ్ళచ్చని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ కుటుంబ సభ్యులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నమని అన్నారు.. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కార్యవర్గంలో ఉన్న కోశాధికారి వాసుపల్లి రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాదిక్, ఉపాధ్యక్షులు జాన్ వర బాబు, సహాయక కార్యదర్శి ధనుంజయ్, కార్యవర్గ సభ్యులు పిళ్ళా సతీష్,పిళ్ళా సరోజిని దంపతులు,బాలకృష్ణ సురేష్, గోపి, నాయుడు, విజయ్ కుమార్, అప్పలరాజు, సన్యాసినాయుడు,అంతేకాకుండా మహిళా కార్యవర్గ సభ్యులు అధ్యక్షురాలు వరలక్ష్మి, కార్యదర్శి అనుపమ యాదవ్, ఉపాధ్యక్షురాలు మీన, సహాయక కార్యదర్శి ఉమా, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శారా, కార్యవర్గ సభ్యులు నిషా, విజయలక్ష్మి,రేణుక శైలజ, బేగం తదితరులు పాల్గొన్నారు

## గొంప గ్రామంలో గుర్రపు పందాలు...

రావికమతం( రావికమతం మండలం గొంప భీమలింగేశ్వర స్వామి తీర్ధ మహోత్సవం సంధర్భంగా గ్రామ సర్పంచ్ కంట్రెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ,యువకులు సహాయసహకారాలు తో కనుమ పండుగ రోజు అంటే భుధవారం గుర్రపు పందాలు నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిరస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.

## అల్లిపురం వెంకటేశ్వర ఆలయంలో నేత్రపర్వంగా గోదాదేవి కల్యాణం!

.విశాఖపట్నం అల్లిపురం అల్లిపురం వెంకటేశ్వర మెట్టపై వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర వారి దేవస్థానంలో భోగి పండుగ పర్వదిన సందర్భంగా సోమవారం గోదాదేవి కల్యాణం నేత్రపరంగా జరిగింది. ఆలయ మండపంలో శ్రీ గోదాదేవికి శ్రీ రంగనాయకకు కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు మధ్య సాంప్రదాయ బద్ధంగా ఈ కళ్యాణాన్ని గోవింద నామస్మరణల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు, గోదాదేవి రంగనాయకకు భక్తులు పట్టు వస్త్రాలు చీరలు,షాపులు అందజేశారు.విగ్నేశ్వర పూజ మొదలుకొని తాళి తంతువరకు వినోదాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహించారు జీలకర్ర బెల్లం కార్యక్రమం ఉల్లాసంగా సాగింది. ఆలయ అర్చకులు గొడవర్తి వీర రాఘవాచారి మరియు గొడవర్తి రామచంద్రాచార్యులు ఈ కళ్యాణాన్ని నయనానందకరంగా జరిగింది.ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి. రమాభాయి పర్యవేక్షణలో గోదాదేవి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించగా అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిపారు ఈ కళ్యాణ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కాపేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు

వాజేడు ప్రతినిదిములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో బొల్లారం గ్రామంలో సంక్రాంతి భోగి సందర్భంగా కాపేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూధిరాజ్ ఆదేశాల మేరకు ముగ్గులపోటీ కార్యక్రమం. ఏర్పాటు చేయడం జరిగింది. బొల్లారం గ్రామంలో 30 మంది మహిళల తోటి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ సంక్రాంతి భోగి సందర్భంగా ముగ్గులు వేసిన ప్రతి మహిళ కు కాపేడు స్వచ్ఛంద సంస్థ బహుమతి అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వాజేడు కోఆర్డినేటర్ గొంది కామేష్, సి హె చ్. భాస్కర్, యువతి యువకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## : !!సన్మాన కార్యక్రమం!!

కళ్యాణదుర్గం ఇంచార్జ్ :అనంతపురము జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఐ గంగాదరప్ప ని జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సుగెపల్లి రేవన్న గౌడ్ ని అలాగే కంబదుర్ మండల పరిషత్ అధ్యక్షులు కురుబ బీమేశ్ ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో పూలమాలలతో సన్మానించి వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అనంతపురము జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకరామిరెడ్డి కి కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త పిడి తలారి రంగయ్య కి హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన: బ్రాహ్మశముద్రం మండల పరిషత్ అధ్యక్షులు కంభం చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సర్పంచ్ పోలేపల్లి కె.లోకేష్ వైసిపి నాయకులు పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి వేపులపర్తి ఎంపీటీసీ స్. బుసప్ప, భైరవానితిప్ప సర్పంచ్ శెట్టి మంజునాథ్, కైరేవ్ సర్పంచ్ గంగాధర వైఎస్ సర్పంచ్ సన్న నిలప్ప వైసిపి నాయకులు మాజీ సింగల్ విండో డైరెక్టర్ లింగన్న( అన్నదాత ),వైసిపి నాయకులు మహాత్మ రెడ్డి, మహాలింగప్ప, నటరాజ,రామంజి,రమేష్, డాక్టర్ వసంత్ కుమార్ తిప్పేస్వామి (కడప రెడ్డి)తదితరులు పాల్గొని సన్మాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు.

## ఘనంగా మండల కన్వీనర్... జన్మదిన వేడుకలు.

గడివేముల నంద్యాలజిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.మండలంలోని గ్రామాలలో టిడిపి నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు,ప్రజలకు ఏదైనా సమస్య వచ్చిన వెంటనే తన సమస్యగా భావించి ముందుండి సమస్యను సామరస్యంగా పరిష్కరించే నాయకుడు టిడిపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి జన్మదినం కావడంతో మండలంలోని గ్రామాల టిడిపి నాయకులు,కార్యకర్తలు,

## డిసెంబర్‌లో నాలుగు నెలల కనిష్టానికి రిటైల్ ద్రవ్యోల్బణం




న్యూఢిల్లీ : రిటైల్ ద్రవ్యోల్బణం 2024 డిసెంబర్‌లో నాలుగు నెలల కనిష్టం 5.22 శాతానికి పడిపోయింది. ఇది నవంబర్‌లో 5.5 శాతంగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణం నవంబర్‌లో 9.04 శాతం నుండి డిసెంబర్‌లో 8.4 శాతానికి స్వల్పంగా తగ్గిందని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) సోమవారం ప్రకటించింది. 2024 డిసెంబర్‌లో అఖిల భారత స్థాయిలో సంవత్సరానికి ద్రవ్యోల్బణాన్ని పెంచుతున్న మొదటి ఐదు వస్తువులు బఠాణీలు (89.12శాతం), బంగాళా దుంపలు (68.23 శాతం), వెల్లుల్లి (58.17శాతం), కొబ్బరి నూనె (45.41 శాతం), కాలీఫ్లవర్ (39.42శాతం) అని ఎన్ఎస్ఓ పేర్కొంది. 2024-25 మూడవ త్రైమాసికంలో భారత వినియోగదారుల ధరల ద్రవ్యోల్బణం సగటున 5.63 శాతంగా ఉంది. గత నెలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) అంచనా వేసిన 5.7 శాతం కన్నా స్వల్పంగా తగ్గినట్లు ఎన్ఎస్ఓ తెలిపింది. నెలవారీ ప్రాతిపదికన, డిసెంబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) 0.56 శాతం తగ్గింది. అయితే వినియోగదారుల ఆహార ధరల సూచీ(సిఎఫ్‌పిఐ) నవంబర్ కన్నా 1.5 శాతం తక్కువగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణం కూడా నాలుగు నెలల కనిష్టానికి తగ్గింది. అక్టోబర్‌లో 15 నెలల గరిష్టస్థాయి 10.9 శాతం నుండి డిసెంబర్‌లో క్షీణతను సూచిస్తుంది. కొన్ని కీలకమైన ఆహార పదార్థాల ధరలు వేగంగా పెరిగాయని పేర్కొంది.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలి



అమరావతి : సంక్రాంతి పండుగ వేళ తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలి అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. " సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేశించే ఈ పుణ్య సమయాన ధాన్య రాశులను లోగిళ్లకు మోసుకువచ్చే సంక్రాంతి వేళ భారతీయులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. రంగవల్లులు.. గొబ్బెమ్మలు.. గంగిరెద్దులు.. హరిదాసులు.. భోగిమంటలు.. పిండివంటల సమ్మేళనమే సరదాల సంక్రాంతి. అలాంటి సరదాల కోసం నగరాలన్నీ పల్లెలవైపు పరుగులు తీశాయి. ఇది ప్రజలకు పండుగపై ఉన్న మక్కువను తెలియజేస్తోంది. ఉపాధి కోసం పల్లె బిడ్డలు నగరాలకు వలసపోవడంతో గ్రామాలు జనాలు లేక కొంతవరకు పలుచబడ్డాయి. ఈ సంక్రాంతి పండుగ వేళ పల్లెలు పిల్లాపాపలతో కళకళలాడుతుంటే సంతోషంగా ఉంది.. పల్లె సౌభాగ్యమే దేశ సౌభాగ్యం. ఆనందాలు, సిరి సంపదలతో పల్లెలు సుభిక్షంగా శోభిల్లాలని, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను " అని పవన్ కల్యాణ్ అన్నారు.

## నారావారిపల్లెలో సంక్రాంతి పోటీలు బహుమతులు ప్రదానం చేసిన సీఎం కుటుంబం



తిరుపతి : నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం నారావారిపల్లి గ్రామం వద్ద భోగి పండుగ సంక్రాంతి సంబరాల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు బెలూన్ బ్లాస్టింగ్, మ్యూజికల్ చైర్స్ తదితర ఆటల పోటీలు, విద్యార్థినులకు బెలూన్ బ్లాస్టింగ్, గన్ని బ్యాగ్ రేస్ లెమన్ అండ్ స్పూన్ మ్యూజికల్ చైర్, పొటాటో గ్యాదరింగ్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల కార్యక్రమంలో ముఖ్యమంత్రి మనవడు నారా దేవాన్ష్ పిల్లలతో కలిసి అందరిని ఉత్తేజపరుస్తూ ఉత్సాహంగా పాల్గన్నారు. గ్రామ మహిళలు సంప్రదాయకరమైన పాటలను పాడారు. ఈ పోటీలను ఆహ్లాదకరమైన వాతావరణంలో తిలకించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వారి కుటుంబ సభ్యులు అనంతరం క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. తరువాత పిల్లలతో కలసి ముఖ్యమంత్రి గ్రూప్ ఫొటో దిగారు. ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు, చంద్రగిరి, పలమనేరు, నగరి శాసనసభ్యులు పులివర్తి నాని, అమర్నాథరెడ్డి, గాలి భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీపై సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశంసలు



శ్రీనగర్:కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామన్న హామీని నెరవేర్చినందుకు ప్రధాని మోదీ పై కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశంసలు కురిపించారు. సోమవారం జెడ్‌మోర్ టన్నెల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఒమర్‌అబ్దుల్లా మాట్లాడారు. 'ఇక్కడ ఎన్నికలు నిర్వహిస్తామని మీరిచ్చిన హామీని నెరవేర్చారు.ప్రజలు వారికి కావాల్సిన వారిని ఎన్నుకున్నారు. దీంతో నేను సీఎం హోదాలో ఇక్కడ మాట్లాడుతున్నాను.దీంతో పాటు కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తానన్న హామీని కూడా మీరిచ్చారు. త్వరలో ఈ హామీని కూడా మీరు నెరవేరుస్తారని నేను ఆశిస్తున్నాను'అని ఒమర్ అబ్దుల్లా ఆశాభావం వ్యక్తం చేశారు. జమ్ము కశ్మీర్‌లోని గాందర్‌బల్ జిల్లాలో నిర్మించిన జడ్-మోడ్ సొరంగాన్ని భారత ప్రధాని మోదీ సోమవారం ప్రారంభించారు. శ్రీనగర్- లేహ్ జాతీయ రహదారిపై 2,400 కోట్ల రూపాయలతో ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఇది 6.4 కిలో మీటర్ల పొడవుండే ఈ సొరంగంతో ఏడాదిలో ఏ సీజన్‌లోనైనా లద్దాఖ్‌ను రోడ్డు మార్గం ద్వారా ఈజీగా చేరుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇక, 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గతేడాది పూర్తయ్యాయి.

## జడ్-మోడ్ టన్నెల్ ప్రారంభించిన ప్రధాని మోదీ



శ్రీనగర్: ప్రధాని మోదీ జమ్ము కశ్మీర్ పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటన సందర్భంగా జడ్-మోడ్ టన్నెల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం, టన్నెల్‌ను జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పాల్గొన్నారు. జమ్ము కశ్మీర్‌లోని గాందర్‌బల్ జిల్లాలో నిర్మించిన జడ్-మోడ్ సొరంగాన్ని భారత ప్రధాని మోదీ నేడు ప్రారంభించారు. శ్రీనగర్- లేహ్ జాతీయ రహదారిపై 2,400 కోట్ల రూపాయలతో ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఇది 6.4 కిలో మీటర్ల పొడవుండే ఈ సొరంగంతో ఏడాదిలో ఏ సీజన్‌లోనైనా లద్దాఖ్‌ను రోడ్డు మార్గం ద్వారా ఈజీగా చేరుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇక, 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గతేడాది పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. టన్నెల్ నిర్మాణం ప్రారంభించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. కేంద్రం చాలా వేగంగా టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేసింది. టన్నెల్ నిర్మాణం.. టెర్రరిస్టులపై విజయం వంటిదే. టన్నెల్ నిర్మాణం జమ్ము కశ్మీర్ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందన్నారు. ఇదే సమయంలో జమ్ము కశ్మీర్‌లో ఇటీవల స్వేచ్ఛాయుతంగా ఎన్నికల జరిపినందకు ధన్యవాదాలు తెలిపారు.

# అబ్బురపరుస్తున్న టెంట్ సిటీ

**2 లక్షల టెంట్లతో నిర్మాణం**

**సాధారణుల నుంచి సంపన్నుల దాకా ఏర్పాట్లు**

**కుంభమేళాకు పోటెత్తే కోట్లాది భక్తులకు బస, ఏర్పాట్లు చేసే సామర్థ్యం ప్రయాగ్‌రాజ్‌లోని హెూటళ్లకు లేదు. ఆ అవసరాలు తీర్చే ఏకైక చిరునామాగా 'టెంట్ నగరి' నిలిచింది. లక్షలాది టెంట్లు ఆతిథ్యానికి సిద్ధమయ్యాయి.**



**సకల సౌకర్యాల శిబిరాలు**

ప్రయాగ్‌రాజ్‌లోని గంగానదీ తీర ఇసుక తిన్నెలు ఇప్పుడు ఆధునాతన టెంట్‌లుగా రూపాంతరం చెంది ఎండా, వాన నుంచి భక్తులకు రక్షణగా నిలిచాయి. పది అడుగుల ఎత్తయిన కర్రలను ఈ టెంట్‌ల నిర్మాణం కోసం వాడారు. మొత్తంగా 68 లక్షల చెక్క కర్రలు, 100 కిలోమీటర్ల పొడవైన వస్త్రం, 250 టన్నుల బరువైన సీజీఐ(ఇనుప) రేకులతో ఈ టెంట్‌లను నిర్మించారు. గత కొన్ని నెలలుగా నిరాటంకంగా ఏకంగా 3,000 మంది కార్మికులు అవిశ్రాంతంగా కష్టపడి ఈ టెంట్ నగరానికి తుదిరూపునిచ్చారు. వర్షం, గాలులను తట్టుకునేలా టెంట్‌లను పటిష్టంగా నిపుణులు నిర్మించారు. ఒకేసారి 20 లక్షల మందికి బస సౌకర్యం కల్పించేలా ఎక్కువ టెంట్లను కట్టారు.

విభిన్న సౌకర్యాల మహాకుంభ గ్రామం

టెంట్ సిటీలో అన్ని ఒకే తరహా టెంట్‌లు ఉండవు. సాధారణ భక్తుడు మొదలు సంపన్న భక్తుడి దాకా ప్రతి ఒక్కరికి వారి వారి తాహతుకు తగ్గట్లు విభిన్న టెంట్లను నెలకొల్పారు. డిమాండ్, భక్తుల రద్దీని బట్టి మరిన్ని టెంట్‌లను నిర్మించేందుకు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ ఏర్పాట్లుచేస్తోంది. భారతీయ రైల్వే వారి ఇండియన్ రైల్వేస్ క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ) వారు భక్తుల కోసం మహాకుంభ్ గ్రామ్ పేరిట ప్రత్యేక టెంట్‌లను నిర్మించింది. ఇవి త్రివేణి సంగమం నుంచి 3.5 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. వీటిల్లో సూపర్ లగ్జరీ టెంట్లు, విల్లాలు ఉన్నాయి. విడిగా స్నానాల గది, చల్లటి, వేడి నీళ్లు, ఎయిర్ బ్లోయర్, మంచాలున్నాయి. అల్పాహారం, భోజన సదుపాయాలూ కల్పిస్తున్నారు. టెలివిజన్ ఏర్పాట్లూ చేశారు. ఆర్ఐసీటీసీ ద్వారా ఈ టెంట్లను బుక్ చేసుకోవచ్చు. రోజుకు రూ. 18,000 నుంచి రూ. 20,000 వసూలుచేస్తారు.

ప్రీమియం టెంట్లూ ఉన్నాయ్

ఖరీదైన పరుపులతో సిద్ధంచేసిన మంచాలు, రాత్రిళ్లు భోగిమంటల్లా చలికాచుకోవడానికి ఏర్పాట్లు, ఆధ్యాత్మిక బోధనలు వినేందుకు విడిగా ఏర్పాట్లూ ఈ ప్రీమియం టెంట్‌ల వద్ద ఉన్నాయి. ప్రాచీన మత విశ్వాసాలు, ఆచార సంప్రదాయాలు, ఆధునికత మేళవింపు ఈ సంగమస్థలిలో కనిపిస్తుంది. వీటిలో శాకాహార భోజన ఏర్పాట్లు చేశారు. తెలుగు, తమిళం, కన్నడ, బెంగాలీ, అస్సామీ, మరాఠీ, హిందీ సహా ఇంగ్లిస్ వంటి పది భాషల్లో సమాచారాన్ని పొందొచ్చు

ఉచితంగానూ ఇస్తారు

సర్వోదయ మండలి వంటి సంస్థలు పేద భక్తుల కోసం ఉచిత బస వసతులనూ ఈ టెంట్లలో కల్పిస్తున్నాయి. గరిష్టంగా 30 మంది ఈ భారీ టంట్లను తాత్కాలికంగా కొంతసమయం మాత్రం ఉండేందుకు అనుమతిస్తారు. పోటెత్తే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని, తర్వాతి పేద భక్తులకూ అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో తక్కువ సమయం మాత్రమే బస వసతి కల్పిస్తారు.

ఎంతో సౌకర్యవంతం

"40 ఏళ్లుగా ప్రతి పుష్కరాల్లోనూ టెంట్ సిటీకి వచ్చా. అప్పట్లో కేవలం టెంట్ల కింద ఇసుకపైనే నిద్రించేవాళ్లం. ఇప్పుడు చాలా సౌకర్యాలు పెంచారు. టీవీ, వై-ఫై, డ్రోన్లు, నిఘా కెమెరాలు, అసలు మనం ఎక్కడ ఉన్నామని లొకేషన్ తెలిపే క్యూఆర్ కోడ్ స్కాన్ ఫ్లెక్సీ బ్యానర్లు, నిరంతరం పోలీసు గస్తీ.. ఇలా ఎన్నో సదుపాయాలు ఉన్నాయి. భద్రంగా, భక్తితో, చక్కటి భోజనాలతో కుంభమేళా యాత్ర పూర్తిచేయడంలో ఈ టెంట్‌లు కీలకపాత్ర పోషిస్తున్నాయి" అని రాజస్తాన్‌కు చెందిన వృద్ధురాలు కల్పవాసీ అన్నారు.

రూ. 3,000 నుంచి 1లక్ష దాకా!

టెంట్ సౌకర్యంతోపాటు అక్కడి పలు ఘాట్‌ల వరకు తీసుకెళ్లడం, టూర్ గైడ్, పడవ ప్రయాణం, దగ్గరి పుణ్యక్షేత్రాల సందర్శన తదితరాలతో కలిసి పలు రకాల ప్యాకేజీలను కొన్ని సంస్థలు అందిస్తున్నాయి. రూ. 3,000 నుంచి మొదలు ఏకంగా రూ. 1లక్ష దాకా 'టెంట్ కమ్ టూర్' ప్యాకేజీలను అందిస్తున్నాయి. లాలూజీ అండ్ సన్స్ సంస్థ ఇందులో 104 ఏళ్ల అనుభవం గడించింది. "పుష్కరాల కోసం మా ఏర్పాట్లు 18 నెలల నుంచే మొదలవుతాయి. టెంట్ అంతర్గత సౌకర్యాల కోసం కాటన్, టెరీ కాటన్ వాడతాం. బయటివైపు చిరిగినా వర్షపు నీరు లోపలికి రాకుండా పాలిథీన్‌తో కుట్టేస్తాం. మంచాలు, కుర్చీలు, టీవీ స్టాండ్ ఇతర సౌకర్యాలు సమకూరుస్తాం" అని సంస్థ నిర్వాహకుడు దీపాన్ను అగర్వాల్ చెప్పారు. "పూర్వం రోజుకు రూ. 10 వేతనం దక్కేది. ఇప్పుడు రూ. 500 పైనే చేతికొస్తున్నాయి. డబ్బుల కంటే భక్తుల కోసం పని చేస్తున్నామన్న తృప్తి మాకెంతో సంతోషాన్ని ఇస్తుంది" అని టెంట్ల నిర్మాణంలో పనిచేసే రోజువారీ కార్మికుడు 68 ఏళ్ల రఘునాథ్‌ను చెప్పుకొచ్చారు.

## మాస్కోపై అమెరికా తాజా ఆంక్షలు

# భారతీయ కంపెనీలే లక్ష్యంగా



వాషింగ్టన్: రష్యా ఇంధన రంగానికి వ్యతిరేకంగా ప్రకటించిన తాజా చర్యలో భాగంగా అమెరికా, బ్రిటన్‌లు రెండు భారతీయ కంపెనీలను నిషేధించాయి. తాజా ఆంక్షలతో మరింత ఆజ్యం పోసినట్టయిందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్, బ్రిటీష్ ప్రభుత్వం చేపట్టిన ఈ భారీ చర్యలు రెండు ప్రధాన రష్యన్ పెట్రోలియం ఉత్పత్తిదారులైన గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సుర్గుట్‌నెఫ్టెగాజ్, వాటి అనుబంధ సంస్థలను లక్ష్యంగా చేసుకున్నాయి. రష్యన్ ముడి చమురును రవాణా చేసే 183 నౌకలపై ఆంక్షలు కూడా ఉన్నాయి. జాబితాలో ఉన్న రెండు భారతీయ సంస్థలు స్కైహార్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్, అవిషన్ షిప్పింగ్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్. యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటన ప్రకారం.. ఈ కంపెనీలు రష్యా ఆర్కిటిక్ ఎల్ఎన్‌జీ 2 ప్రాజెక్టుకు మద్దతునిచ్చాయి. ఇది దేశంలోని అతిపెద్ద ద్రవీకత సహజ వాయువు ఉత్పత్తిదారు నోవాటెక్ యాజమాన్య అభివద్ధిలో పాక్షికంగా ఉన్నది. ఈ ప్రాజెక్ట్ 2023 నుంచి అమెరికా ఆంక్షల కింద ఉంది. ఆర్కిటిక్ ఎల్ఎన్‌జీ 2 ప్రాజెక్ట్ కు భౌతికంగా సహాయం చేయడం లేదా మద్దతు అందించడం కోసం రెండు కంపెనీలను ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ 14024 కింద నియమించారు. అదనంగా, అవిజన్, ప్రవాసి.. ఒనిక్స్ నిర్వహించే రెండు నౌకలను కంపెనీకి సంబంధించిన ఆస్తిగా గుర్తించారు. ప్రాజెక్ట్ నుంచి సరుకును లోడ్ చేసే ద్రవీకృత సహజ వాయువు వాహకాలను భారత కంపెనీలు నిర్వహించాయి. ఆర్కిటిక్ ఎల్ఎన్‌జీ 2 ప్రాజెక్ట్‌ను "పునరుజ్జీవింపజేసే ప్రయత్నంలో" "థర్డ్ కంట్రీ షిప్ మేనేజ్‌మెంట్ సంస్థల ద్వారా ఎల్ఎన్‌జీ వాహకాల యాజమాన్యాన్ని అస్పష్టం చేసే ప్రయత్నాలలో రష్యా నిమగ్నమైందని" అమెరికా అధికారులు పేర్కొన్నారు. గతేడాది సెప్టెంబర్‌లో, ముంబయిలో నమోదు చేయబడిన రెండు భారతీయ ఆధారిత కంపెనీలు గోటిక్, ఫ్లియో ఎనర్జీపై వాషింగ్టన్ ఆంక్షలను విధించింది. ఇవి ప్రాజెక్ట్ తో అనుసంధానించబడి ఉన్నాయని పేర్కొన్నది. నోవాటెక్ ప్రాజెక్ట్ నుంచి ఎల్ఎన్‌జీని "ఎగుమతి చేసే ప్రయత్నాలకు" సంబంధం ఉందని ఆరోపిస్తూ ఈ కంపెనీల యాజమాన్యంలోని రెండు నౌకల పైన కూడా ఆంక్షలను విధించింది. గతేడాది అమెరికా ఒక ప్రత్యేక చర్యలో, రష్యన్ సంస్థలకు ఎలక్ట్రానిక్స్, విమానయాన భాగాలను సరఫరా చేసినందుకు 19 భారతీయ కంపెనీలు, ఇద్దరు జాతీయులపై ఆంక్షలు విధించింది. దీనికి ప్రతిస్పందనగా, ఆ కంపెనీలు దేశీయ చట్టాలను ఉల్లంఘించలేదనీ, భారతదేశ చట్టాల పరిధిలోనే పనిచేస్తున్నాయని భారత్ పేర్కొన్నది. సమస్యలను "స్పష్టం" చేయడానికి భారత్.. అమెరికాతో సంప్రదింపులు జరుపుతోందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొన్నది.గత రెండు సంవత్సరాలలో రష్యా భారత్‌కు కీలక ఇంధన భాగస్వామిగా అవతరించింది. ముడి చమురు సరఫరాలో అగ్రగామిగా అవతరించింది. గతేడాది సెప్టెంబరులో రష్యా నుంచి భారత్ చేసుకున్న ముడి చమురు దిగుమతులు ఆగస్టు నుంచి 11.7 శాతం పెరిగి, దాదాపు 1.9 మిలియన్ బ్యారెళ్లకు చేరుకున్నాయి. ఇది ఆ నెలలో భారత మొత్తం ముడి చమురు దిగుమతుల్లో దాదాపు 40 శాతం కావటం విశేషం. దేశ ఇంధన భద్రతను నిర్ధారించడంలో మాస్కో కీలక పాత్ర పోషిస్తున్నదని భారత్ తెలిపింది.

# పొగడ్తలతోనే సరి!



నిన్న ప్రధాన మంత్రి అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం పూడిమడకలో ఎన్‌టిపిసి ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వరంగ సంస్థ మూడు దశల్లో రూ. 65,370 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. మొదటి దశలో 2,500 ఎకరాల భూమిలో రూ. 1,518 కోట్ల ప్రాజెక్టు అయిన కృష్ణపట్నం ఇండస్ట్రియల్ హబ్‌ను ప్రధానమంత్రి వర్చువల్‌గా ప్రారంభిచారు. ఇది 50,000 మందికి ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని భావిస్తున్నారు. నక్కపల్లిలో రూ. 1,877 కోట్లతో బల్క్‌డ్రగ్స్ పార్కును కూడా మోడీ శంకుస్థాపన చేయనున్నారు. రూ. 11,542 కోట్ల పెట్టుబడితో 2,002 ఎకరాల్లో బల్క్ డ్రగ్స్ పార్క్ 54,000 మందికి ఉపాధిని కల్పిస్తుందని అంచనా. దేశప్రధాని రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖ వచ్చి వెళ్లారు. భారీ బహిరంగ సభలో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో రాష్ట్రాన్ని వేధిస్తున్న సమస్యలపై స్పందించకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈ ప్రాంతం, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గత నాలుగేళ్లుగా పోరాడుతున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మాట మాత్రం కనీసంగా కూడా ఎత్తలేదు. పక్కనే ఉన్న సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కనీసంగా కూడా అడగలేదు సరికదా, ఆయనను ప్రసన్నం చేసుకోవడానికే ఇద్దరూ పోటీపడ్డారు. ముచ్చటగా ముగ్గురూ కలిపి ఈ సభా వేదికగా ఆంధ్ర రాష్ట్రానికి మోసం చేశారు. సభఅంతా ఒకరినొకరు పొగుడుకోవడంతోనే సరిపోయింది. ప్రధాని సభలో పదేపదే ప్రస్తావించిన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం, ఆయన విధానపరంగానే ద్వేషించే, ఒక ప్రభుత్వ రంగ పరిశ్రమ అయిన ఎన్‌టిపిసి ద్వారా జరగడం ప్రభుత్వరంగ ప్రాధాన్యత తెలుస్తోంది. మరోవైపు కడపలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించుకుపోవాలని ప్రభుత్వ పెద్దలు కృత నిశ్చయంతో ఉన్నారు. సంప్రదాయాన్ని, మార్గదర్శకాల్ని పక్కకుతోసి తమ పంతం నెగ్గించుకోవాలని చూస్తున్నారు. పాలకులు, పాలక పార్టీలు ఏవైనాసరే దశాబ్దాల తరబడి రాయలసీమ నిర్లక్ష్యానికి గురవుతుందనడానికి తిరుగులేని సత్యమిది. మళ్ళీమళ్ళీ పునరావృతం అవుతున్న విషాదమిది. ఇప్పటికే కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌లో భాగమైన ఎంఎస్‌ఎంఇ టెక్నాలజీ సెంటర్ అమరావతికి తీసుకుపోయారు. తాజాగా, రాయలసీమ నుంచి లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్, ఎపిఇఆర్‌సి, వక్ఫ్ ట్రిబ్యునల్, సిబిఐకోర్టు అమరావతికి తరలిస్తున్నారన్న వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించడం అంటే రాయలసీమ ప్రజలంటే పాలకులకు లెక్కలేనితనమే కారణం. గ్రామీణ బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్ణయించబడే ప్రధాన కార్యాలయం వెనకబడిన జిల్లాలకే అవసరం ఎక్కువ. అంతేకాక ప్రధాన కార్యాలయం ప్రత్యక్ష పరోక్ష ఉపాధి అవకాశాలకు కూడా వీలు కల్పిస్తుంది. పేద, మధ్యతరగతి, చిన్న, సన్నకారు రైతులకు, చిన్నచిన్న వ్యాపారులకు, డ్వాక్రా సంఘాలు, చేతివృత్తులు, చిన్నపరిశ్రమలు, స్వయం ఉపాధి సంఘాలకు, ఎదిగొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు -ఇలా అనేక రకాల వారికి రుణాలను ఇచ్చే బ్యాంకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్. రాయలసీమకు జరిగిన అనేక అన్యాయాల కొనసాగింపుగానే అన్ని సంస్థల తరలింపు జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ వృద్ధి నమూనాలు వేతనాలలో సర్దుబాట్లు లేదా మూలధనానికి రాబడికి సంబంధించిన అంచనాలకు అనుగుణంగా లేవు. ఇది చివరికి ప్రాంతీయ ఆర్థిక కలయికకు దారితీస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ అసమతుల్యతలను తగ్గించడంలో ఏరకమైన జోక్యం సహాయపడుతుందనేది ప్రశ్నగా మిగిలిపోయింది. కడప ఉక్కు ఫ్యాక్టరీ, దుగ్గరాజపట్నం పోర్టు సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు రావలసిన ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీలను కేంద్ర ప్రభుత్వం ఒక ప్రహసనంలా మార్చేసింది. వీటిపై కూడా కూటమి నేతలు నోరు మెదపడం లేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే రాష్ట్రానికి ఏదో న్యాయం జరుగుతుందని కొంతమందికైనా వున్న భ్రమలు ఇప్పుడు క్రమేణా కరిగిపోతున్నాయి. విద్యుత్ చార్జీలు, ఇతర బాదుళ్లతో సామాన్యుల నడ్డి విరుస్తున్నాయి. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడు కోవాలన్నా, విభజన చట్టం అమలు కావాలన్నా, ఎడాపెడా వేస్తున్న భారాలను తిప్పికొట్టాలన్నా, చట్టపర హక్కులను నిలబెట్టుకోవాలన్నా ప్రజా పోరాటమే శరణ్యం.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com